
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
08.12.2024 | పేజీలు : 08



# మార్పు రాలే..బతుకులు మారలే..!

- ఎక్కడిగొంగళి అక్కడే అన్నచందంగా ఏడాది కాంగ్రెస్ పాలన
- కొత్త రేషన్ కార్డు ఇచ్చే దమ్ము ధైర్యం లేని చేతగాని దద్దమ్మ ప్రభుత్వం.
- టవర్ సర్కిల్ సభలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 07 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్రంలో మారింది పాలకులేనని, గత బిఆర్ఎస్ అడుగుజాడల్లో కాంగ్రెస్ నడుస్తుందని, పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దొందు దొందేనని, రాష్ట్ర పాలనలో మార్పు రాలేదని, ప్రజల బతుకులు మారలేదని, మాయ మాటలు మోసపూరిత వాగ్దానాలతో హామీలతో ప్రజల జీవితాలతో ఆటలాడుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. బిజెపి పోరుబాట కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ.. కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దూబాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం రోజున శాతవాహన యూనివర్సిటీ నుండి టవర్ సర్కిల్ వరకు భారీ వాహన ర్యాలీ చేపట్టి సభ నిర్వహించారు. ఇట్టి ర్యాలీ, సభకు ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ, అధికారం కోసం అడ్డగోలు హామీలు, గ్యారంటీలను ఇచ్చి, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన దగాకోరు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసేందుకు ప్రజల తరఫున బిజెపి పోరుబాట చేపట్టిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతుందని, వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ఏ ఒక్క గ్యారెంటీ నైనా సక్రమంగా అమలు చేయలేకపోయిందన్నారు. కుంటి సాకులు చెబుతూ కాలం వెళ్లదీసింది తప్ప ఏ ఒక్క వర్గానికి మేలు చేయలేకపోయిందన్నారు. రైతు భరోసా రూ.15వే లు, రైతు కూలీలకు 12వేలు, మాయ మాటలే తప్ప ఆచరణలో లేదన్నారు. రుణమాఫీ అరకొరేనని, వరి బోనస్ పై బోగస్ మాటలు చెబుతున్నారని విమర్శించారు. మహాలక్ష్మి అని మహిళలను మోసం మిగతా 2లో..



# ఆటోల బంద్ సంపూర్ణం

**కరీంనగర్ ప్రతినిధి, డిసెంబర్ 07 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర ఆటోల బంద్ లో భాగంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లాతో పాటు జిల్లా కేంద్రంలో శనివారం ఆటోల బంద్ సంపూర్ణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ సంఘం పట్టణ అధ్యక్షుడు మద్దెల రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు తో నష్టపోతున్న ఆటో డ్రైవర్లను ఆదుకోవాలనీ కోరారు. ఈ పథకం ద్వారా ఇప్పటివరకు మరణించిన ఆటో డ్రైవర్లకు నష్ట పరిహారం ప్రకటించాలనీ, 1000 కోట్లతో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలనీ కోరారు. మేనిఫెస్టో లో పేర్కొన్న ప్రకారం సంవత్సరానికి రూ.12 వేలకు బదులు నెలకు 12,000 జీవనోభృతి ఇవ్వాలనీ, లేనిపక్షంలో ఉచిత బస్సు నుండి సంపన్న వర్గాన్ని తొలగించి, రేషన్ కార్డ్ బస్ సౌకర్యం కల్పించాలనీ డిమాండ్ చేశారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఆటో మిగతా 2లో..



## వేములవాడ వాసికి డాక్టరేట్

**వేములవాడ(జనంసాక్షి)**
యునైటెడ్ నేషన్, ఇంటర్నేషనల్ పీస్ యునియర్శిటీ వారు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంకు చెందిన పంపరి శంకరయ్య కు హనరేబుల్ డాక్టరేట్ ప్రదానం చేశారు.పీస్ యునివర్సిటీ వారు ఊటీ లోని జెమ్ పార్క్ సమీపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమములో డాక్టరేట్ ప్రదానం చేశారు ,జర్నలిజంలో 25 సంవత్సరాలుగా సేవలందిం చడము తోపాటు, సేవ కార్యక్రమములో ఆవార్డులు పొందినందుకు గాను యునివర్సిటీ వైస్ చాన్సలర్ ఎస్. చెల్లదురాయి, లక్ష్మి కుండన్, ఎం.కదిర్వెల్, రిజిస్టర్ గోపికన్నాన్ చేతుల మీదుగా పంపరి శంకరయ్యకు డాక్టరేట్ అందజేశారు. మిత్రులు, అభిమానులు, మేదావులు, హర్షం వ్యక్తం చేశారు.

# అల్ఫోర్స్‌లో రెండో రోజు ఘనంగా చండీ హోమం

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 07 (జనంసాక్షి)**
అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో రెండవ రోజు అమ్మవారి పారాయణ కార్యక్రమం చాలా వైభవంగా రిత్వికుల వేద గోష మధ్య శోభయమానంగా, దేదీప్యమానంగా జ్యోతి ప్రజ్వలనతో ఘనంగా ప్రారంభించడం జరిగిందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో నిర్వహింపబడుతున్నటువంటి శ్రీశతచండీ మహాయాగం పురస్కరించుకొని వారు మాట్లాడారు.గోపూజతో ప్రారంభమై గురువందన కార్యక్రమాన్ని నిర్వహించి అమ్మవారి పారాయణం, చండీమాత హవనం చాలా స్ఫూర్తిదాయకంగా నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పుర ప్రముఖులు, శ్రేయోభిలాషులు, భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారి తీర్థ ప్రసాదాన్ని స్వీకరించారు. అమ్మవారి విశేష కార్యక్రమాలను భాగంగా ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు



అపూర్వఘట్టమైనటువంటి మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని చాలా వేడుకగా దేదీప్యమానంగా నిర్వహించడానికి అన్ని సన్నాహాలను పూర్తి చేయడం జరిగిందని తెలుపుతూ ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా శ్రీవిశ్వంజీ విశ్వగురు విచ్చేయుచున్నారని అనంతరం వారి అనుగ్రహ భాషణం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులందరూ అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారి ఆశీస్సులకు పాత్రులు కాగలరని మనవి చేశారు.

# ఇది రైతుల ప్రభుత్వం



## ఉత్తమ రైతును సన్మానించిన ఎమ్మెల్యే

**శంకరపట్నం(జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం ఆముదాలపల్లి గ్రామంలో ఉత్తమ రైతు మేకల శ్రీనివాసరెడ్డిని మానకొండూరు శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశానికే అన్నం పెట్టె రైతు, దేశానికే వెన్నుముక అని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్ని రకాల తోడ్పాటు అందిస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు నిర్భయంగా పంటలు సాగు చేసుకుని అధిక దిగుబడులు దేశంలోనే మిగతా 2లో..

# ప్రజాభిప్రాయం మేరకు ప్రభుత్వానికి నివేదిక

## బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ బూసాని వెంకటేశ్వర రావు



**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 07 (జనంసాక్షి):** రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల అమలు పై వివిధ సంఘాల నుంచి వచ్చిన వినతులను అన్ని కోణాల్లో పరిశీలించి ప్రజాభిప్రాయం మేరకు ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్, రిటైర్డు ఐఏఎస్ అధికారి భూసాని వెంకటేశ్వరరావు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కల్పించాల్సిన రిజర్వేషన్లు, దామాషాపై రాజకీయ పార్టీలు, వివిధ సంఘాలు, ప్రజల నుంచి ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా అభ్యర్థనలు స్వీకరించేందుకు ఏర్పాటు చేసిన బీసీ డెడికేటెడ్ కమిషన్ శనివారం కరీంనగర్ వచ్చింది. ఈ సందర్భంగా కలెక్టరేట్ లో కమిషన్ సెక్రటరీ బి. సైదులు, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రమేష్, వివిధ కుల సంఘాల నాయకులు, ప్రతినిధుల నుంచి 25 విజ్ఞప్తులు స్వీకరించారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్ ఉన్నారు.విశ్వబ్రాహ్మణులు, కుమ్మరి శాలివాహన సంఘం, బీసీల్లో ఉన్న ముస్లిం మైనారిటీలు, రాష్ట్ర సంచార ముస్లిం తెగల సంఘం ఫకీర్, ముదిరాజ్, తెనుగు ముదిరాజ్, ముస్లింలలో అంతర్భాగమైన దూదేకుల సంఘం, రజక సంఘం, గౌడ సంఘం, యాదవ సంఘం, బీసీ యువజన సంఘం, కురుమ తదితర సంఘాల ప్రతినిధులు, నాయకులు కమిషన్ చైర్మన్ కు వినతి పత్రం అందించారు. రాజకీయంగా వెనుకబడి ఉన్నామని, ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహించాలని ఆయా సంఘాల ప్రతినిధులు కోరారు. బీసీ ముస్లింలకు కూడా రిజర్వేషన్లు వర్తింపజేయాలని ఎంఐఎం నాయకులు వినతి పత్రం అందించారు.తమలో ఉన్న ఐదు కులాలను ఒకటిగానే పరిగణించాలని విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు మిగతా 2లో..

# క్రమశిక్షణతో కష్టపడితేనే ఉన్నత స్థానంలోకి

### కమిషనరేట్ ఆర్మ్డ్ హెడ్ క్వార్టర్స్ ను తనిఖీ చేసిన అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు..

**గోదావరిఖని, జనంసాక్షి:** రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఆదేశాల మేరకు శనివారం అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు రామగుండం పోలీస్ కమిషనరేట్ అర్మ్డ్ హెడ్ క్వార్టర్స్ లో వార్షిక తనిఖీ లలో భాగంగా సాయుధ ధళ పోలీసుల సమీకరణ కవాతు కి ముఖ్య అతిథి గా హాజరై గౌరవ వదనం స్వీకరించి తరువాత ఆర్మ్ డ్ రిజర్వ్/ సాయుధ దళాల సిబ్బంది టర్న్ అవుట్ పరిశీలించి కొంతమంది సిబ్బంది కి రివార్డ్ మిగతా 2లో..



### ఆటోల బంద్ సంపూర్ణం

డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి వెంటనే పరిష్కారం చూపాలని కోరారు. ప్రధాన కార్యదర్శి బండారు సంపత్ పటేల్, ఉపాధ్యక్షులు రామ్ గోపాల్ రెడ్డి, నరసింహనాయక్, చంద్రశేఖర్, ఆంజనేయులు, మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శులు సాగర్, కుమార్, తిరుపతి, సత్యనారాయణ, ప్రభు రాజ్, ఐలయ్య, శ్రీనివాస గౌడ్, సంపత్, శ్రీనివాస్, ప్రభాకర్, సంపత్, సంపత్, రాజమౌళి, ఎండి వాజిద్, ఎండి లతీఫ్, వాల్క రమేష్, ఎండి హుస్సేన్, కె.వేణుమాధవ్, సుధగోని అనిల్ గౌడ్, రమేష్, మల్లేష్ , పెద్దన్న పాల్గొన్నారు.

### ఇది రైతుల ప్రభుత్వం

తెలంగాణను అగ్రగామిగా నిలపాలని ఆయన కోరారు. టిపిసిసి సభ్యులు శంకరపట్నం మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, మెట్టుపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు గొట్టె మధు, గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ కన్నబోయిన జంపయ్య, మాజీ వార్డు సభ్యుడు బైరె శ్రీనివాస్ తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మార్పు రాలే..బతుకులు మారలే..!

చేశారన్నారు. ఆడబిడ్డలకు ప్రతినెల ఇస్తామన్న రూ.2500 ను అటకెక్కించారని, రూ.500 సిలిండర్ రాయితీ కార్యక్రమం అరకొరగానే కొనసాగించిందన్నారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి, కన్న కృష్ణ, ఎర్రబెల్లి సంపత్ రావు, కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, టౌన్ 1,2 కన్వీనర్లు కోలగని శ్రీనివాస్, గుంజేటి శివకుమార్, మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్, మాజీ ఎంపీటీ వాసాల రమేష్, కన్నబోయిన ఓదెలు, మండల, జోన్ అధ్యక్షులు కంచె శేఖర్, కడార్ల రతన్, అవదుర్తి శ్రీనివాస్, జాడి బాల్ రెడ్డి, పురం హరి, తనకు సాయి, కార్పొరేటర్లు వంగల పవన్, బండ రమణ, నాగసముద్రం ప్రవీణ్, కొలగని శ్రీనివాస్, నాంపల్లి శ్రీనివాస్, రాజు, జానపట్ల స్వామి, ఎడమ సత్యనారాయణ రెడ్డి, రాజు, లడ్డు ముందడ, మాసం గణేష్, శివానందం తోపాటు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### క్రమశిక్షణతో కష్టపడితేనే ఉన్నత స్థానంలోకి

ప్రకటించడం జరిగింది. అనంతరం సెర్మోనల్ డ్రిల్ సిబ్బంది ప్రదర్శించిన పరేడ్ పరిశీలించారు. తరువాత సిబ్బంది తో మాట్లాడి సిబ్బంది యొక్క సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. సిబ్బంది చెప్పిన సమస్యలను మరియు పోలీస్ వెల్ఫేర్ లను కూడా త్వరలో పరిష్కరించడం జరుగుతుంది అని తెలిపారు. ఏఆర్ సిబ్బంది ఒక్క ఏఆర్ డ్యూటీనే కాకుండా సివిల్ సిబ్బంది కి సహాయం గా విధులు చేస్తున్నారన్నారు. క్రమశిక్షణతో పనిచేస్తూ ఆ రంగాలకు మంచి పేరు తెస్తున్నారన్నారు. లా అండ్ ఆర్డర్ పోలీసులతో సమానంగా పని చేస్తున్నారన్నారు. ఏమైనా సమస్యలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావలన్నారు. క్రమశిక్షణ తో కష్టపడితేనే జీవితంలో ఉన్నత స్థానం లో ఉంటారన్నారు. అనంతరం ఆర్మ్డ్ హెడ్ క్వార్టర్స్, ఆర్ఐ ఆఫీస్, రికార్డ్స్, బెల్లఫ్ ఆర్మ్స్, బీడీ టీమ్, డాగ్ స్క్వాడ్ లను తనిఖీ చేశారు. సిబ్బంది డ్యూటీల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసిపి ప్రతాప్ , ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, మల్లేశం, సంపత్, ఆర్ ఎస్ఐ లు పాల్గొన్నారు.

### ప్రజాభిప్రాయం మేరకు ప్రభుత్వానికి నివేదిక

వినతి పత్రం అందించారు. ఈ. డబ్ల్యు. ఎస్ రిజర్వేషన్ కోటాతో తాము తీవ్రంగా నష్ట పోతున్నామని, దీనిని రద్దు చేయాలని పలు బీసీ సంఘాలు కోరాయి. అనంతరం కమిషన్ చైర్మన్ వెంకటేశ్వరరావు విలేకరులతో మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు ఎలా ఉండాలో హైకోర్టు ఉత్తర్వుల మేరకు ప్రభుత్వం ఈ కమిషన్ ను ఏర్పాటు చేసిందన్నారు. ఇప్పటికే కమిషన్ 9 ఉమ్మడి జిల్లాల్లో పర్యటించి ప్రజలు, పార్టీల నుంచి అభిప్రాయాలు సేకరించిందన్నారు అంతకుముందు ఆర్అండ్ బీ గెస్ట్ హౌస్ వద్ద కమిషన్ చైర్మన్, సభ్యులకు అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, నగరపాలిక కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్ బీసీ సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్ స్వాగతం పలికారు.

## నేతన్నల కల నెరవేరిన రోజు

యారన్ డిపో ప్రారంభం

వేములవాడ, డిసెంబర్ 7 (జనం సాక్షి)వేములవాడ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన యారన్ డిపోలో నేతన్నలకి యారన్ పంపిణీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్ మాట్లాడుతూప్రజా పాలన ప్రజా విజయోత్సవలలో భాగంగా శనివారం యారన్ డిపో ను ప్రారంభించుకోవడం శుభపరిణామం అన్నారు. యారన్ డిపో లో 12 మంది సిబ్బందిని నియమించామన్నారు,నేటి నుండి పూర్తి స్థాయిలో యారన్ డిపో అందుబాటులో కి వస్తుంది.సిరిసిల్ల నేతన్నల కొరకు రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు తీసుకొని ముందుకు పోతుంది,సంవత్సరం కాలంలో చేనేత జౌళి శాఖ ద్వారా నేతన్నలకు 375 కోట్లు ఇవ్వడం జరిగింది.ప్రజా ప్రభుత్వం ఏనాడు కూడా నేతన్నలకు వ్యతిరేకంగా మాట్లాడలేదు గత ప్రభుత్వం నేతన్నలకు పెట్టిన బకాయిలను చెల్లించంతో పాటుఅనేక సార్లు



నేతన్నలకు భరోసా కల్పించాం.చేనేత క్లస్టర్ గా ఉన్న వేములవాడ కు యారన్ డిపో వస్తే కొంత మంది ఒర్వలేక పోతున్నారు.గతంలో 1000 కిలోమీటర్లు దూరం నుండి దరాం వస్తే చూస్తూ ఉన్నవారు నేడు 10 కిలోమీటర్లు దూరం నుండి దారం వస్తే తట్టుకోలేక పోతున్నారు.టెస్కో ద్వారా 90% క్రెడిట్ పై నూలు ఇవ్వడం జరుగుతుందిజౌళి శాఖ డిప్యూటీ డైరెక్టర్ అశోక్ రావు, ఏడి సాగర్, గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ బింగి మహేష్, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ ,తదితరులు ఉన్నారు.



### గౌరవ డాక్టరేట్ పొందిన నటరాజ్

రాయికల్ (జనంసాక్షి): రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన బోదనపు నటరాజ్ కు హర్యానా రాష్ట్రానికి చెందిన ఎం.బి.ఆర్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ను యూనివర్సిటీ రిజిస్టర్ డాక్టర్ సతీష్ కుమార్, సినీ యాక్టర్ అండ్ డైరెక్టర్ డాక్టర్ మనోజ్ కుమార్ భాగ్య, సుప్రీంకోర్టు అడ్వకేట్ డాక్టర్ పూనం గోయల్, సెనేట్ మెంబర్ డాక్టర్ గణగళ్ల విజయ్ కుమార్ చేతులమీదుగా అందజేశారు.డాక్టరేట్ అందుకున్న నటరాజ్ తన జీవితంలో మరెన్నో పురస్కారాలను అందుకోవాలని పలువురు కళాకారులు, గురువులు,ఉపన్యాసకులు, మేధావులు,గ్రామ ప్రజలు ఆకాంక్షిస్తూ,అభినందనలు తెలియజేశారు.

### ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



**గోదావరిఖని,జనంసాక్షి:**శోభాయమానంగా అయ్యప్ప మహా పడిపూజ ఉత్సవం శుక్రవారం అర్ధరాత్రి గోదావరిఖని పవర్ హౌస్ కాలనీలో గల కాశీ విశ్వేశ్వర ఆలయంలో శ్రీ ధర్మశాస్త్ర భజన బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. పడిపూజ ఉత్సవ కార్యక్రమంలో భాగంగా ముందుగా కేరళ తంత్రి బ్రహ్మశ్రీ సంజీవ నంబూద్రి, శివాలయం ప్రధాన అర్చకులు వోజ్జలవెంకటేశ్వర శర్మ, బ్రహ్మశ్రీ సువర్ణ శ్రీధర్ శర్మ మంత్రోచ్ఛరణలతో నిర్వహించారు. అగ్నిగుండ ప్రవేశంతో భక్తిని చాటుకున్నారు స్వాములు. ధర్మశాస్త్ర భజన బృందం సభ్యులు కార్య నిర్వాహకులు డాక్టర్ నాగండ్ల రవికుమార్ గురు స్వామి అయ్యప్ప స్వామికి అభిషేకాలను నిర్వహించి, అగ్నిగుండ ప్రవేశం చేశారు. డాక్టర్ నాగండ్ల రవి కుమార్ గురుస్వామి మాట్లాడుతూ...... స్వామిని స్మరిస్తూ భజన కీర్తనలతో పాటలు పాడుతూ, 18 పడిమెట్లకు పూజలు చేసి స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించడం భక్తుల ప్రజల పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు తెలిపారు. శనివారం ఉదయం తెల్లవారుజామున 2 గంటల 30 నిమిషాల వరకు కూడా పూజా కార్యక్రమాలు, మహా అల్పాహారం కొనసాగడం మర్చిపోలేని సంతోషకర ఘట్టాలు అని అన్నారు. 1200 మందికి పైగా పడ పూజలో స్వాములు, భక్తులు పాల్గొనడం ఆశ్చర్యానికి గురి చేసిందని సంతోషం వ్యక్తం చేశారు.



### విద్యార్థిని అభినందించిన పాఠశాల బృందం

వేములవాడ, డిసెంబర్ 7 (జనంసాక్షి): జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలో తృతీయ బహుమతి పొందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థి శశివంత్ ను పాఠశాల బృందం అభినందించారు. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థి శనివారం వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చేతుల మీదగా బహుమతులు అందుకున్నాడు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారత్నం, ఉపాధ్యాయ బృందం శుభాకాంక్షలు తెలియజేశారు. ఉపాధ్యాయులు మల్లేశం, అరవిందర్, కోటేశ్వర్, సలాం, హమీద్, బాలకృష్ణ, శ్రీదేవి, జ్యోతి, శిరోమణి తదితరులు ఉన్నారు.

### నూతన డిఇఓకు సన్మానం



వేములవాడ(జనంసాక్షి): రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన జిల్లా విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన జగన్మోహన్ రెడ్డిని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ బృందం శాలువాతో సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు రాజారత్నం, మల్లేశం, రవీం దర్, కోటేశ్వర్, సలాం, బాలకృష్ణ, హమీద్ శ్రీదేవి జ్యోతి శిరోమణి,సంపత్, చంద్రమౌళి, సతీష్ పాల్గొన్నారు.

### దుద్దిల్ల శ్రీను బాబు పరామర్శలు

మంథని,(జనంసాక్షి) : ఎక్లాస్ పూర్ గ్రామములో సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ పంచిక దేవేందర్ అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని శ్రీనుబాబు శుక్రవారం రాత్రి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే అదే గ్రామానికి చెందిన పెరవెన చంద్రయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించారు. మున్సిపల్ వైస్ పర్సన్ పెండ్రు రమ, కాంగ్రెస్ నాయకులు పేరవేన లింగయ్య యాదవ్ తదితరులు ఉన్నారు.





### సీఎం కప్ క్రీడా పోటీలు


ముస్తాబాద్ (జనంసాక్షి):సీఎం కప్ క్రీడా పోటీలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవునూరు గ్రామం లో ప్రారంభమయ్యాయి. క్రీడలను ముస్తాబాద్ మండల ఎంపీడీవో బీరయ్య ప్రారంభించారు. మాట్లాడుతూ సీఎం కప్ క్రీడ పోటీలలో క్రీడాకారులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దికుంట లక్ష్మణ్ గ్రామ సెక్రెటరీ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ అనిల్ గౌడ్ పాల్గొన్నారు.

### కుమ్మరకులకురిజర్వేషన్లు కల్పించాలి



**సుల్తానాబాద్,డిసెంబర్ 07(జనంసాక్షి) :** కుమ్మర కులస్తులు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా వెనుకబడి కావున కుమ్మరకులకు జనాభా ప్రతిపాదికమ రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ వెనుకబడిన తరగతుల డెడికేటెడ్ కమిషన్ భూసాని వెంకటేశ్వరరావు ఐఏఎస్ రిటైర్డ్ బృందానికి కరీంనగర్ ఉమ్మడి జిల్లా కేంద్రంలో రాష్ట్ర కుమ్మర సంఘం పక్షాన రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు టీ.కే. శ్రీనివాస్ శనివారం వినతి పత్రం ఇవ్వటంతో పాటు బహిరంగ విచారణలో కుమ్మరుల పక్షాన సమస్యలను కమిటీ బృందానికి తెలియజేయడం జరిగింది. అలాగే రాజస్థాన్ గుజరాత్ రాష్ట్రం లాలో కుమ్మర వృత్తి ఆధునికరించినదున అలాంటి యంత్రాలను తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టాలని కోరారు

### రేణుక ఎల్లమ్మ ఆలయానికి విరాళం



**పెద్దపల్లి,డిసెంబర్ 07(జనంసాక్షి) :** కమాన్పూర్ మండలం పెంచికల్పేట్ లో నూతనంగా నిర్మాణం చేపడుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయానికి శనివారం సింగరేణి ఉద్యోగి ఆర్ సాంబా రెడ్డి 10000/-పదివేల రూపాయలు విరాళం అందజేశారు. సాంబ రెడ్డికి గౌడ్ సంఘం అధ్యక్షులు బైరి అంజయ్య గౌడ్, తో పాటు ఆకనపల్లి సుధాకర్,కమ్మేటి అంజయ్య,వెంకటేష్,సదానందం,సాయి,పడాల సుధాకర్, ఆలయ నిర్మాణానికి చేయూతని అందించిన సాంబ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా దాతలు ఎవరైనా ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు.

### వ్యాసరచన, పుస్తక ప్రదర్శన

**బోధన్ (జనంసాక్షి):** రామకృష్ణ సేవా సమితి కోటగల్లి వారి సంయుక్త అధ్వర్యంలో విద్యావికాస్ జూనియర్ కళాశాల రామకృష్ణ మిషన్ స్థాపించి 125 సం॥రాలు అయిన సందర్భంగా "భారత జాతికి నా హితవు" అనే అంశం మీద విద్యార్థు లకు శనివారం వ్యాస రచన పోటీలు నిర్వహించటం జరిగింది. విద్యావికాస్ కళాశాల డైరెక్టర్ శ్రీనివాస్ రావు, కరస్పాండెంట్ వై అనంతలక్ష్మి, సేవా సమితి అద్యక్షులు, కో ఆర్డినేటర్ గోగినేని శివ శ్రీనివాస్, స్వామిజి యోగానందల చేతుల మీదుగా వివేకానంద మరియు గురువు రామకృష్ణ ఫోటో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యా వికాస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, ఆధ్యాపక బృందం పాల్గొన్నారు.



# ప్రభావిత గ్రామాల అభ్యున్నతి కోసం యాజమాన్యం ముందుంటుంది

## ఏరియా జీఎం బండి వెంకటయ్య

### ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన





యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 07 (జనంసాక్షి): సింగరేణి యజమాన్యం పరిసర ప్రభావిత గ్రామాల అభ్యున్నతి కోసం నిధులు వెచ్చించి ఖర్చు చేస్తు ముందుంటుందని ఏరియా జీఎం బండి వెంకటయ్య అన్నారు. వకిల్‌పల్లి గనికి సంబంధించి జరిగిన ప్రజా అభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోని రేమేడియేషన్ మేషర్స్ క్రింద శనివారం అల్లూరు గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిభిరానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. సింగరేణి యజమాన్యం పరిసర ప్రభావిత గ్రామాల అభ్యున్నతి కోసం నిధులు వెచ్చించి ఖర్చు చేస్తుందని, వీధి లైట్లు, బోర్‌వేల్స్, రోడ్లు, సోలార్ లైట్స్, యువతకు మోటార్ డ్రైవింగ్‌లో శిక్షణ, మహిళలకు స్వయం ఉపాది కొరకు కుట్టు మిషన్స్‌లో శిక్షణ మొదలైన ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఈ వైద్య శిభిరంలో ఆరోగ్య సమస్యలు వచ్చి బయట హాస్పిటల్స్‌కు వెళ్ళితే వేలాది రూపాయలు ఖర్చు చేయవలసి వస్తుందన్నారు. సింగరేణి వైద్యులు వివిధ జబ్బులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బాదే అంజలి దేవి, బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ఎస్ఓటుజిఎం మాలోత్ రాముడు, ఏరియా ఇంజినీర్ ఎం.నరసింహారావు, డిజిఎం పర్సనల్ ఎస్.అనిల్ కుమార్, సెక్టార్-3 ఆసుపత్రి సూపరింటెండెంట్ డా॥ మహిపాల్, పర్యావరణ అధికారి వేణు, ప్యారా మెడికల్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



# పశువైద్య శిబిరం

రామడుగు(జనంసాక్షి):
పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని వెలిచాల, దత్తోజిపేట గ్రామాలలో పశువైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పశువైద్య కళాశాల-అసోసియేట్ డీన్ డాక్టర్ దాసరి శ్రీనివాస్ పశువైద్య విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వెలిచాల మాజీ సర్పంచ్ వీర్ల నర్సింగరావు, రాజేంద్, గ్రామస్థులు, పశువైద్య కళాశాల ప్రొఫెసర్స్ డాక్టర్లు వెంకటేశ్వర్లు నాగరాజు ,శకారం ,అంబిక,శ్రీనివాస్, అనిల్ జగన్మోహన్ రెడ్డి, రవి, విశాల్ సురేష్ ,రవికాంత్ ,ప్రియాంక సాయిచరణ్ రామడుగు పశువైద్య అధికారి అనిల్ కుమార్, వెదిర పశు వైద్య అధికారి డాక్టర్ మనోహర్ పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు

## సీఎం కప్‌లో భాగంగా గోపాలరావుపేట గ్రామస్థాయి

రామడుగు(జనంసాక్షి):
క్రీడలను స్థానిక అల్ఫోర్స్ స్కూల్లో రామడుగు మండల విద్యాధికారి అంబటి వేణు కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఇందులో భాగంగా వాలీబాల్, కబడ్డీ , కోకో అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించడం జరిగింది. గ్రామంలోని క్రీడాకారులు పాల్గొన్నారు. మండల విద్యాధికారి అంబటి వేణు కుమార్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామానికి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పేరు తీసుకురావాలని సూచించారు. క్రీడలలో ఎంపికైన క్రీడాకారులు ఈనెల 10వ తేది నుండి రామడుగులో జరిగే మండల స్థాయి క్రీడలలో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆల్ఫోర్స్ పాఠశాల ప్రిన్సిపల్ ఉదయ్, వైస్ ప్రిన్సిపల్ మల్లారెడ్డి పీడీ, పీఈటీలు వీర్ పాల్ రెడ్డి ,ఆశాలు, రాజశేఖర్ కుమార్ పాల్గొన్నారు.





# డివిజన్‌లో సింగరేణి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

### వేడుకల ఏర్పాట్లపై అధికారులతో ఏరియా జిఎం వెంకటయ్య

యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 07 (జనంసాక్షి):
డివిజన్‌లో డిసెంబర్ 23న జరిగే సింగరేణి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఏరియా జీఎం బండి వెంకటయ్య అధికారులకు సూచించారు. శనివారం కాన్ఫరేన్స్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈనెల 23వ తేదీన డా॥ ఎపిజే అబ్దుల్ కలాం స్టేడియం నందు ఆవిర్భావ వేడుకల ఏర్పాట్లను ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లను అనుకున్న సమయంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. సింగరేణి ఘన కీర్తిని తెలియ జేసే విధంగా గనుల నమూనాలు, రెస్క్యూ, వైద్య, అటవీ, పర్యావరణం, సింగరేణి సేవా సమితి స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు. అన్ని గనుల నుండి ఎంపిక చేసిన ఉత్తమ ఉద్యోగ సన్మాన గ్రహీతలకు వారి కుటుంబ సభ్యులకు సముచిత స్థానాలు ఏర్పాటు చేయాలనీ, ఆహువానితులను అలరింప జేయుటకు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలనీ దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమములో ప్రాజెక్ట్ అధికారి మదుసూధన్, వికేపి ప్రాజెక్ట్ అధికారి ఏ.నెహ్రూ, ఏరియా ఇంజినీర్ నరసింహారావు, ఏరియా రక్షణ అధికారి సంతోష్ కుమార్, ప్రాజెక్ట్ ఇంజినీర్ రాజాజీ, డిజిఎం(పర్సనల్), ఎస్.అనిల్ కుమార్, అధికారులు మురలీకృష్ణ,ధనుంజయ, ఎర్రన్న, సుజన్‌మెహ్రా, డిజిఎం జనార్ధన్, బి.దేశాయి, చంద్ర శేఖర్, రవి కిరణ్, పండరీనాథ్ భారత్ కుమార్, వేణు కుమార్, పాపయ్య, రామ్ కుమార్, నవీన్ కుమార్, డా.మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంతి హై స్కూల్ కి ఈటి టెక్ ఎక్స్ అవార్డు



ఆర్మూర్,డిసెంబర్ 7 (జనంసాక్షి): హైదరాబాదులో జరిగిన 5వ ఈటి టెక్ ఎక్స్ ప్రోగ్రాంలో బెస్ట్ స్కూల్ క్యాటగిరిలో భాగంగా కాంతి హై స్కూల్ కు అవార్డ్ రావడం జరిగింది. విద్యార్థులు విద్యలో మంచి సామర్థ్యం కనబరిచేలా డిజిటల్ టెక్నాలజీ వినియోగించడం, ప్రతి విద్యార్థిలో ప్రేరణ కలిగించే విధంగా సృజనాత్మకత వాతావరణము కలిగిస్తూ విద్యార్థులను ప్రోత్సహించినందుకుగాను, కాంతి హై స్కూల్ యాజమాన్యం యొక్క కృషిని గుర్తించి ఈటి టెక్ ఎక్స్ అవార్డు ఇవ్వడం జరిగింది.కాంతి గంగారెడ్డి అవార్డు వచ్చినందుకు సంతోషిస్తూ అవార్డు రావడం మాపై మరింత బాధ్యత ఉంచినట్లు భావిస్తూ, పిల్లల అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తామని తెలిపారు.

## గట్టపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సరస్వతి మాత విగ్రహం ఆవిష్కరణ

### ●ఆదర్శంగా నిలుస్తున్న ఆరె సతీష్ కుటుంబం



సుల్తానాబాద్, డిసెంబర్ 07(జనంసాక్షి) : మండలంలోని గట్టపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, శనివారం సుల్తానాబాద్ ఆదిత్య ఫిజియోథెరపీ నిర్వాహకులు ఆరే సతీష్ బాబు, కుటుంబ సభ్యులు ఏర్పాటుచేసిన సరస్వతి మాత విగ్రహాన్ని, గ్రామానికి చెందిన పలువురు హాజరై ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆరే సతీష్ గతంలో గట్టపల్లి గ్రామంలో ఆంజనేయస్వామి అతిపెద్ద విగ్రహాన్ని ఏర్పాటు చేశారని కొనియాడారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సరస్వతి మాత విగ్రహాన్ని తమ సొంత ఖర్చులతో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ ఎంపీటీసీ సభ్యులు శీలం శంకర్ తోపాటు యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపకులు తు మ్మ రాజ్ కుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య ఫిజియోథెరపీ నిర్వాహకులు ఆరె సతీష్ తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## దాసరి మమత రెడ్డి , ప్రశాంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ యూత్ నేతలు



సుల్తానాబాద్,డిసెంబర్ 07(జనంసాక్షి) :
పెద్దపల్లి మున్సిపల్ చైర్పర్సన్ దాసరి మమత రెడ్డి, ప్రశాంత్ రెడ్డి వివాహ మహోత్సవ రోజును, పురస్కరించుకొని, శనివారం సుల్తానాబాద్ బి ఆర్ఎస్ పార్టీ యువ నేతలు గొట్టం మహేష్ పటేల్, మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ రఫీక్, వహీద్ తదితరులు దాసరి మమతా రెడ్డి, ప్రశాంత్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి వివాహ మహోత్సవశుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గొట్టం మహేష్ పటేల్, మహమ్మద్ రఫీక్, వహీద్ మాట్లాడుతూ దాసరి మమతా రెడ్డి, ప్రశాంత్ రెడ్డి , రానున్న రోజులలో రాజకీయరంగంలో ఉన్నత పదవులను అధిరోహించాలని కోరారు.

## నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం



కోనరావుపేట (జనంసాక్షి): మండలంలోని నిజామాబాద్ గ్రామంలో వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ కొలువుదీరగా శనివారం మార్కెట్ యార్డులో చైర్మన్‌గా కచ్చకాయల ఎల్లయ్య వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్ కమిటీ మెంబర్లుగా మేకల ప్రభాకర్ రెడ్డి నాయని ప్రభాకర్ రెడ్డి మాంధాల లింబయ్య సాసాల మల్లేశం నాగరాజు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై నూతన కమిటీ రైతులకు అందుబాటులో ఉండుకుంటూ రైతులు సేవ చేయాలని మార్కెట్ కమిటీని అభివృద్ధి పథంలో నడిపించాలని అన్నారు అదేవిధంగా త్వరలో మలకపేట రిజర్వాయర్లో నీటిని నిలువ చేస్తామని రైతులకు యాసంగి ఎటువంటి ఇబ్బంది కలవకుండా వరి పంటలు ఎండిపోకుండా చూస్తానని అన్నారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ గౌడ్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా సీనియర్ నాయకులు కొట్టే రుక్మిణి మిగతా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి లక్షణాల పై విస్తృతమైన అవగాహన కల్పించాలి

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి**




పెద్దపల్లి,డిసెంబర్ 07(జనంసాక్షి) :
క్షయ వ్యాధి లక్షణాల పై విస్తృతమైన అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి అన్నారు.శనివారం గర్రెపల్లి పి.హెచ్.సి లో సమావేశ మందిరంలో నిక్షయ్ శిబిరం కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి ప్రారంభించి నిక్షయ శిబిరం వాహనం జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి మాట్లాడుతూ, క్షయ వ్యాధి లక్షణాల గురించి అవగాహన పెంచుకొవాలని అన్నారు . తెమడ తో కూడిన దగ్గు, తెమడలో రక్తం పడడం, ఛాతిలో నొప్పి, జ్వరం, బరువు తగ్గడం, ఏదైనా శరీర భాగంలో గుల్లలు అనగా వాపు ఏర్పడడం, రాత్రిపూట చెమటలు, అలసట లేదా నీరసం, గతంలో ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినచో, శరీర ఆరోగ్యంలో ఆకస్మిక మార్పులు ఏర్పడి నచో వెంటనే స్థానిక ఆరోగ్య సిబ్బందిని గాని లేదా ఆరోగ్య కేంద్రాన్ని గాని సంప్రదించి క్షయ వ్యాధి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. నిక్షయ శిబిరాలను ప్రతి గ్రామంలో నిర్వహిస్తామని ఆ గ్రామంలోని ప్రమాదకర సమూహాము (హైరిస్క్ గలవారు) అంటే పూర్వము క్షయ వ్యాధి సోకి తగ్గిన వారు, క్షయ వ్యాధి సోకిన వారి కుటుంబ సభ్యులు, పోషకాహార లోపం గలవారు, మధుమేహం కలవారు, హెచ్ఐవి సోకిన వారు మరియు 60 సంవత్సరముల వయసు పడిన వారందరికి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, చైర్మన్, కన్వీనర్ కావేటి రాజగోపాల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటేశ్వరరావు మరియు ఎక్స్ క్యూటివ్ మెంబర్, శ్రీ డి.వి.ఎస్ మూర్తి మాట్లాడుతూ గతంలో క్షయ వ్యాధి సోకిన (37) మందికి పోషక ఆహార బాస్కెట్స్ (6) నెలలు అందించామని ఇప్పుడు కూడా సహకరిస్తామని అన్నారు.డబ్లు. హెచ్. ఓ. కన్సల్టెంట్ డాక్టర్ విష్ణు మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యం క్షయ వ్యాధి నివారణకు అవసరమని మరియు నిక్షయ్ వాహనం తెమడ పరీక్షలను టి-హబ్ కు తరలించుటకు మరియు అవసరమైన వారిని ఎక్స్-రే కేంద్రమునకు తరలించుటకు నిక్షయ వాహన సేవలను వినియోగించుకొని టిబి రహిత సమాజాన్ని నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి నిర్మూలన ప్రోగ్రాం అధికారి డా. కె. వి. సుధాకర్ రెడ్డి, డిప్యూటీ డి. ఎం. హెచ్. ఓ. లు డా. రవిసింగ్, డా. బి. శ్రీరాములు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గర్రెపల్లి, వైద్యాధికారి డాక్టర్ అనుదీప్ మరియు సూపర్వైజర్లు, ఏ. ఎన్. ఎం. లు, ఆశాలు మరియు కె.జి.బి.వి. ఒకేషనల్ విద్యార్థులు మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి పరామర్శ



సుల్తానాబాద్,డిసెంబర్ 07(జనంసాక్షి) :
సుల్తానాబాద్ పట్టణానికి చెందిన తెలంగాణ మాదిగ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆరేపల్లి జితేందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో, శనివారం చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి జితేందర్ నివాసానికి వెళ్లి జితేందర్, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఆరెపల్లి రాహుల్, తదితరులు ఉన్నారు.

# సీసీ రోడ్డు మంజూరు చేయాలని ఎస్సీ కాలనీ వాసుల వినతి

- **కంకర తేలడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన**
- **అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించాలి**



సుల్తానాబాద్, డిసెంబర్ 07(జనంసాక్షి) :
మండలంలోని నరసయ్య పల్లి గ్రామంలో ఎస్సీ కాలనీకి వెళ్లాలంటే నరకయాతన అనుభవిస్తున్నామని సీసీ రోడ్డును మంజూరు చేసి ఆదుకోవాలని, నరసయ్య పల్లి ఎస్సీ కాలనీ వాసులు అధికారులను, ప్రజా ప్రతినిధులను వేడుకుంటున్నారు. రాజీవ్ రహదారి నుండి నరసయ్య పల్లి ఎస్సీ కాలనీకి వెళ్లే రోడ్డు పూర్తిగా కంకర తేలడంతో నడవడానికి ఇబ్బందిగా మారిందన్నారు. గతంలో ఉపాధి హామీ పథకం ద్వారా సిసి రోడ్డు మంజూరైన దానిని రద్దు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి సీసీ రోడ్డును వేయాలని నరసయ్య పల్లి ఎస్సీ కాలనీ వాసులు వేడుకున్నారు.

# ప్రభుత్వంపై ఆటో డ్రైవర్ల నిరసన

**ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని తహసిల్దార్ మధుసూదన్ రెడ్డికి వినతి పత్రం అందజేత**





సుల్తానాబాద్, డిసెంబర్ 07 (జనంసాక్షి) :
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయి సంవత్సరం గడుస్తున్న, ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీని నెరవేర్చలేదంటూ డిమాండ్ చేస్తూ సుల్తానాబాద్ పట్టణంలో దాదాపు 400 మంది ఆటో డ్రైవర్లు నిరసన ర్యాలీగా బయలుదేరి తాసిల్దార్ మధుసూదన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఆటో డ్రైవర్ల సంఘం ఉపాధ్యక్షులు ఎనగందుల నాంపల్లి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు వెంటనేనెరవేర్చాలని డిమాండ్ చేస్తూ, పట్టణంలో ఆటోలతో ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల కోసం ప్రత్యేకంగా ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేయడం వలన రాష్ట్రంలో ఉన్న ఆటోలకు ఎలాంటి గిరాకీ రాక ఆటో డ్రైవర్లు చాలా మంది ఇబ్బందుల్లో ఉన్నారని మండిపడ్డారు.రాష్ట్రంలో కొంత మంది ఆటో డ్రైవర్లు ఇప్పటికేఆత్మహత్యలు చేసుకుని వారి కుటుంబాలు బజారున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో టాక్సిలంటూ రోడ్డు టాక్సీలు ప్రభుత్వం కట్టాలని ఆటో డ్రైవర్ల పై ఒత్తిడి తేవడం వలన ఆటో డ్రైవర్లకు చాలా ఇబ్బందిగా మారిందని ,సుల్తానాబాద్ మండలంలో దాదాపు 400 మంది ఆటో డ్రైవర్లు ఆటోల పై ఆధారపడి బ్రతుకుతున్నారని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వము ఏర్పాటు అయిన తర్వాత ఆటో డ్రైవర్ కు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తా అని హామీ ఇచ్చారు. ఆ హామీ ఇంతవరకు అమలు చేయలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తట్టుకోలేక శనివారం రాష్ట్ర ఆటో యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో ఆటోల బంద్ కు పిలుపునివ్వడం జరిగిందని ఎనగందుల నాంపల్లి తెలిపారు.రాష్ట్ర సంఘం పిలుపుమేరకు,సుల్తానాబాద్ పట్టణంలో ఆటోలతో ర్యాలీ నిర్వహించి రోడ్డుపై నినాదాలు చేసుకుంటూ తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి సుల్తానాబాద్ తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బండ సురేష్. పెగడ ఆంజనేయులు. కోటగిరి స్వామి.పల్లె శ్రీనివాస్ ,శనిగరపు అశోక్. సదయ్య ,ఆకుల అరుణ్ , మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఆటో డ్రైవర్లు,మున్సిపల్ కు చెందిన ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి లక్షణాల పై విస్తృతమైన అవగాహన కల్పించాలి

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి**



పెద్దపల్లి,డిసెంబర్ 07(జనంసాక్షి) :
క్షయ వ్యాధి లక్షణాల పై విస్తృతమైన అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి అన్నారు.శనివారం గర్రెపల్లి పి.హెచ్.సి లో సమావేశ మందిరంలో నిక్షయ్ శిబిరం కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి ప్రారంభించి నిక్షయ శిబిరం వాహనం జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా లిజిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాల గురించి అవగాహన పెంచుకొవాలని అన్నారు . తెమడ తో కూడిన దగ్గు, తెమడలో రక్తం పడడం, ఛాతిలో నొప్పి, జ్వరం, బరువు తగ్గడం, ఏదైనా శరీర భాగంలో గుల్లలు అనగా వాపు ఏర్పడడం, రాత్రిపూట చెమటలు, అలసట లేదా నీరసం, గతంలో ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినచో, శరీర ఆరోగ్యంలో ఆకస్మిక మార్పులు ఏర్పడి నచో వెంటనే స్థానిక ఆరోగ్య సిబ్బందిని గాని లేదా ఆరోగ్య కేంద్రాన్ని గాని సంప్రదించి క్షయ వ్యాధి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు.నిక్షయ శిబిరాలను ప్రతి గ్రామంలో నిర్వహిస్తామని ఆ గ్రామంలోని ప్రమాదకర సమూహాము (హైరిస్క్ గలవారు) అంటే పూర్వము క్షయ వ్యాధి సోకి తగ్గిన వారు, క్షయ వ్యాధి సోకిన వారి కుటుంబ సభ్యులు, పోషకాహార లోపం గలవారు, మధుమేహం కలవారు, హెచ్ఐవి సోకిన వారు 60 సంవత్సరముల వయసు పడిన వారందరికి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు.క్షయ వ్యాధి సోకినవారు ప్రోటీన్ ఎక్కువగా ఉండే పోషకాహారాలు పప్పు దినుసులు, చిక్కుడు, కోడి గుడ్డు ముఖ్యంగా మైసూర్ పప్పు లాంటివి ఆహారంగా తీసుకోవాలని అన్నారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, చైర్మన్, కన్వీనర్ శ్రీ కావేటి రాజగోపాల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటేశ్వరరావు ,ఎక్స్ క్యూటివ్ మెంబర్, డి.వి.ఎస్ మూర్తి మాట్లాడుతూ గతంలో క్షయ వ్యాధి సోకిన (37) మందికి పోషక ఆహార బాస్కెట్స్ (6) నెలలు అందించామని ఇప్పుడు కూడా సహకరిస్తామని అన్నారు.డబ్లు. హెచ్. ఓ. కన్సల్టెంట్ డాక్టర్ విష్ణు మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యం క్షయ వ్యాధి నివారణకు అవసరమని ,నిక్షయ్ వాహనం తెమడ పరీక్షలను టి-హబ్ కు తరలించుటకు ,అవసరమైన వారిని ఎక్స్-రే కేంద్రమునకు తరలించుటకు నిక్షయ వాహన సేవలను వినియోగించుకొని టిబి రహిత సమాజాన్ని నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి నిర్మూలన ప్రోగ్రాం అధికారి డా. కె. వి. సుధాకర్ రెడ్డి, డిప్యూటీ డి. ఎం. హెచ్. ఓ. లు డా. రవిసింగ్, డా. బి. శ్రీరాములు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గర్రెపల్లి, వైద్యాధికారి డాక్టర్ అనుదీప్ , సూపర్వైజర్లు, ఏ. ఎన్. ఎం. లు, ఆశా కార్యకర్తలు, కె.జి.బి.వి. ఒకేషనల్ విద్యార్థులు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనిని పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్ పర్సన్

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 07, (జనంసాక్షి) : ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో ఎస్సీ కాలనీలో నిర్మాణం చేసిన సీసీ రోడ్డును మార్కెట్ కమిటి చైర్ పర్సన్ సాబేర బేగం శనివారం పరిశీలించారు. 5 లక్షల రూపాయల సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి అయ్యింది. మహిళా సంఘం భవనం బ్యాలెన్స్ వర్క్ కింద 5లక్షల రూపాయలు మంజూరు కాగా ప్రహరీ గోడ నిర్మాణం జరగగా దానిని కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా సాబేర బేగం మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాలలో అభివృద్ధి పనుల పట్ల పూర్తి శ్రద్ధ వహించడం జరుగుతుందన్నారు. ఇంకా కొన్ని కుల సంఘాల భవనాలు సీసీ రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జీ కేకే



మహేందర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్తామని అన్నారు. మహిళా సంఘ భవనంలో బోరు కావాలని, భవనం లోపల ఇంకా కొంత సీసీ నిర్మాణం జరగాలని మహిళలు చైర్ పర్సన్‌ను కోరగా తప్పకుండా పనులు చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, కార్యదర్శి ఎస్‌కె జాఫర్, మాజీ ఉపసర్పంచ్ సిరిపురం మహేందర్, నాయకులు నిమ్మ నారాయణరెడ్డి, నల్ల పరశురాములు, మల్లారెడ్డి, పంతంగి మల్లయ్య, బత్తుల బాబులు పాల్గొన్నారు.



## ఆటో యూనియన్ల ధర్నా రాస్తారోకో... రోడ్డుపై పంటవర్పు..

గంభీరావుపేట డిసెంబర్ 7(జనంసాక్షి):

గంభీరావుపేట మండల కేంద్రంలో అమరవీరుల సూపమ్ వద్ద ఆటో యూనియన్, బందు పిలుపునియ్యడంతో, శనివారం రోజు ధర్నా చేపట్టారు, ఆటో అధ్యక్షుడు , ఇబాదుల ఖాన్, మాట్లాడుతూ మా బ్రతుకులు రోడ్డున పడ్డాయి, ఇకనైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆటో యూనియన్ల ను ఆదుకోవాలని కోరారు, ఫ్రీ బస్ మూలంగా, ఆదాయం లేక కుటుంబ పరిస్థితులు దీనంగా మారాయని, ప్రభుత్వం ఆలోచించి, ఆటో యూనియన్లను ఆదుకోవాలని కోరారు. సంవత్సరానికి ?10,000 సరిపోవని, దానిని 30 నుండి 40 వేల రూపాయలు ఇచ్చి ఆటో యూనియన్ల ఆదుకోవాలని కోరారు. ధర్నా అనంతరం పెద్దమ్మ వరకు ఆటోలు ర్యాలీగా వెళ్లి వంట వార్పు చేపట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి తగిన న్యాయం చేయాలంటూ ఆటో యూనియన్ల అధ్యక్షుడు ఇబాదు ఉల్లా ఖాన్ కోరారు. వీరితోపాటు ఆటో యూనియన్ల డ్రైవర్లు ఉన్నారు.



## సుబ్రహ్మణ్య స్వామికి ఘనంగా పూజలు

యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 07 (జనంసాక్షి):

పట్టణములోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారము స్వామి షష్టి తిథి సందర్భంగా ఆలయంలో ఘనంగా పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ఇటీవల నూతనంగా ప్రతిష్టించబడిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఫలపంచామృతాభిషేకములు, అలంకరణ, అష్టోత్తర అర్చనలు నిర్వహించారు. ఈ ఆనంతరం స్వామి వారికి గురుస్వామి అద్దంకి సారంగాచారీ, ఆలయ పూజారి దేవ్ ప్రకాష్ పాండేలు పలు ప్రత్యేక పూజలు చేశారు. ఆనంతరం భక్తులకు, స్వాములకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. అలాగే ఆలయంలో హైకోర్టు న్యాయవాది చెలకాని శ్రీనివాస్‌అనితల పెండ్లి రోజు సందర్భంగా అయ్యప్ప స్వాములకు మద్యాహ్నం అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ అధ్యక్షుడు కాల్వ చంద్రశేఖర్ రెడ్డితోపాటు బదావత్ శంకర్‌నాయక్, కండెం సురేష్, దేవనపల్లి చక్రపాణి, పోగుల వీరారెడ్డి, కాల్వ లక్ష్మీ, కండెం సుకన్య మహిళలలు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులను ఆదుకోవాలి

పెద్దపల్లి,డిసెంబర్ 07(జనంసాక్షి) :

ఆటో డ్రైవర్లు, కార్మికులు రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆటో యూనియన్ జెఏసి అధ్యక్షులు మంద రవి కుమార్ కోరారు. పెద్దపల్లిలో జిల్లాలో శనివారం నిర్వహించిన ఆటోల బంద్ విజయవంతం అయినట్లు పేర్కొన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఆటో సమస్యలపై పరిష్కారం చూపెట్టాలని, లేనియెడల చలో అసెంబ్లీ కార్యక్రమం చేపడతామని రవికుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాసిపేట రాజయ్య, అంబాల శంకర్, సదానందం, గాజుల రాజశేఖర్, మట్ట నర్సయ్య, చిలుముల కుమార్, ఎనగందుల నాంపల్లి, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు. అనంతరం ఆటోల సమస్యలపై పోస్టర్లను ఆవిష్కరించారు.






## వెంకటాపూర్ పాఠశాలలో సీఎం కప్ టోర్నమెంట్

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 07, (జనంసాక్షి) :

ఎల్లారెడ్డిపేట మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో శనివారం సీఎం కప్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, ఫుట్ బాల్ ఆటల పోటీలను విద్యార్థులకు నిర్వహించారు. ప్రథమ స్థానంలో నిలిచినటువంటి జట్లను మండల స్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ, చైర్మన్ హరిందర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కన్వీనర్ గరుగుల కృష్ణహరి, ఫిజకల్ డైరెక్టర్, సీఎం కప్ కమిటి సభ్యులు రవికుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగు బాషా ఎంతో గొప్పది

### మండల విద్యాధికారి కృష్ణహరి

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 07, (జనంసాక్షి) :

తెలుగు బాషా ఎంతో గొప్పదని మండల విద్యాధికారి జి. కృష్ణహరి అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలలోని అక్కపల్లి గ్రామంలో గల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శనివారం అంతరించిపోతున్న తెలుగు బాషా పరిరక్షణకై తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి జి. కృష్ణహరి హజరై కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఎంఈవో మాట్లాడుతూ తెలుగు భాషా గొప్పతనాన్ని ప్రపంచంలో చాల దేశాలు గుర్తించడం జరిగిందన్నారు.తెలుగు బాషాలో ఉన్న తీయదనం మరేభాషాలో లేదన్నారు. తెలుగు భాషా పరిరక్షణ సమితి తెలుగు భాషాను కాపాడడానికి చేస్తున్న కార్యక్రమాలు ఎంతో అభినందనీయమన్నారు.





## గ్రంథాలయాలు నిరుద్యోగులకు విజ్ఞాన బండాగారాలు

### జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారయణ



ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 07, (జనంసాక్షి) :

గ్రంథాలయాలు నిరుద్యోగులకు విజ్ఞాన బండాగారాలు అని జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారయణ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణగౌడ్ మాట్లాడుతూ గ్రంథాలయాలు నిరుద్యోగులకు విజ్ఞాన బండాగారాలుగా ఉంటున్నాయన్నారు. నిరుద్యోగులు ప్రస్తుతం నడుస్తున్న పోటీ పరీక్షలకు పుస్తకాలు కొనుగోలు చేసి చదవలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. గ్రంథాలయాలలో రోజు కూర్చుండి అన్ని రకాల పుస్తకాలను చదువుకోవచ్చన్నారు. చదువుకున్న యువతీ, యువకులందరు గ్రంథాలయాలను వినియోగించుకుంటే ఉద్యోగాలు సాధించడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. సామాన్య ప్రజలు కూడా దినపత్రికలు, వార పత్రికలు చదువుకొని తమ తెలివితేటలను పెంచుకోవచ్చన్నారు. చదువుపై ఆసక్తి కలిగిన యువతీ, యువకులు తమ తమ గ్రామాలల్లో గ్రంథాలయాలు ఏర్పాటు చేసుకుంటే తమ వంతు సహయం అందిస్తామన్నారు. అనంతరం గ్రంథాలయల చైర్మన్ నాగుల నాత్యనారాయణ గౌడ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, జిల్లా కార్యదర్శి గిరిధర్‌రెడ్డి, మార్కెట్ కమిటి ఉపాధ్యక్షులు గుండాటి రాంరెడ్డి, డైరెక్టర్ మెండే శ్రీనివాస్‌యాదవ్, చెట్‌పల్లి బాలయ్య, మాజీ జడ్పిటిసి సభ్యులు ఏలూరి రాజయ్య నాయకులు చెన్ని బాబు, కొత్తపల్లి దేవయ్య, బండారి బాల్‌రెడ్డి, నంది కిషన్, గుర్రం రాములు, సుధాకర్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల అర్హుల ఎన్నికకై కార్యదర్శులతో జుక్కల్ ఎంపీడీవో సమావేశం

**జుక్కల్ డిసెంబర్ 06 (జనంసాక్షి):**
కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల కేంద్రంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం నాడు మండల అభివృద్ధి అధికారి మండలానికి చెందిన అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో ఇందిరమ్మ ఇండ్ల అర్హుల వివరాలు సేకరణ కొరకై దిశా నిర్దేశం చేస్తూ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ మొదటి విడతగా అందిస్తున్నటు వంటి ఇందిరమ్మ ఇండ్ల కొరకు కచ్చితంగా పేద కుటుంబానికి చెందిన బిపిఎల్ కార్డ్ కలిగిన వ్యక్తులు అయి ఉండాలి అని మరియు గతంలో ప్రభుత్వం తరఫునుంచి ఇండ్లు పొందిన వారు అయి ఉండకూడదని సొంత స్థలం కనీసం 450



చతురస్రపు అడుగులు కలిగి ఉన్న వారికి మొదటి విడతగా అర్హులను ఎంపిక చేసి ప్రభుత్వం తరఫునుంచి అందజేయడం జరుగుతుందని కావున సొంత స్థలం కలిగి అర్హులైనటువంటి వాళ్లు తప్పకుండా పంచాయతీ కార్యదర్శుల వద్ద తమ యొక్క వివరాలు నమోదు చేసుకోవాలని



కోరారు. కార్యక్రమంలో జుక్కల్ మండల ఎంపీడీవో శ్రీనివాస్,తాసిల్దార్ హిమబిందు ఎంపీఓ, రాము ఎంఆర్ఐ, మరియు జుక్కల్ మండలం యొక్క అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## ముందస్తు అరెస్టులు సిగ్గుచేటు

**నిజంసాగర్ డిసెంబర్ 7 (జనంసాక్షి):**
పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జుక్కల్ నియోజకవర్గ పర్యటనలో భాగంగా బిజెపి నాయకులను శనివారం వేకువజామున అరెస్టు చేసి నిజంసాగర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాల ద్వారా ప్రజలను మోసం చేసి అధికారం చేజిక్కించుకుందని ఆరోపించారు. తాము ఎక్కడ ప్రశ్నిస్తామో అని ముందస్తు అరెస్టులు చేశారని బిజెపి నాయకుడు నర్మల రాజు, మేకల సురేష్, రాజు, పందరి అన్నారు. ఇది ఇలా ఉండగా నిజాంసాగర్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు జయ ప్రదీప్ ను ముందస్తు అరెస్టు చేయడం చర్చనీయాంశంగా మారింది. అధికారంలో ఉంటూ అధికార పార్టీ కార్యకర్తను నాయకులను అరెస్టు చేయడం ఏంటని కొందరు చర్చించుకుంటున్నారు.



వెలమ కులస్తులను బహిరంగంగా దూషించినందుకు

## చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

రాయికల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు..

రాయికల్ డిసెంబర్ 7(జనంసాక్షి):
రాయికల్ మండల పోలీస్ స్టేషన్ లో పద్మనాయక వెల్మ అసోసియేషన్ తరపున షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై వెలుమ కులస్తులను బహిరంగంగా దూషించినందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాయికల్ పోలీస్ స్టేషన్లో సంఘ సభ్యులందరూ కలిసి రాయికల్ ఎస్సై సుధీర్ రావు కి ఫిర్యాదు చేయడం జరిగింది.



## జిల్లాస్థాయి ఇన్స్పైర్ అవార్డుకు మోడల్ స్కూల్ విద్యార్థి

నిజంసాగర్ డిసెంబర్ 7 (జనంసాక్షి)
జిల్లాస్థాయి సైన్స్ ఇన్స్పైర్ విద్య, వైజ్ఞానిక ప్రదర్శన పోటీలలో లో నిజంసాగర్ మోడల్ స్కూల్ విద్యార్థి మోటూరి ఆకాష్ 9వ తరగతి విద్యార్థి స్టేట్ లెవెల్ ఇన్స్పైర్ అవార్డు కు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కార్తీక సంధ్య తెలిపారు. అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన ఆకాశ్ ను పాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.

# మా గురు మాకే కావాలి

**నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థి విద్యార్థినీలు..**



గంభీరావుపేట డిసెంబర్ 7 (జనం సాక్షి ):
గంభీరావుపేట మండల కేంద్రంలోని దేశాయిపేట గ్రామంలో విద్యార్థులు, మరియు తల్లిదండ్రులు, మా గురు మాకే కావాలి అదనంగా ఇంకా ఇద్దరు గురువులు పంపించండి అంటూ నిరసన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని దేశాయిపేట, గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో, 70 మంది విద్యార్థులకు గాను ముగ్గురే గురువులు ఉన్నారు, ముగ్గురు గురువులు లో నుంచి ఒక గురువును వేరే గ్రామానికి వెళ్లాల్సిందిగా, ఎంఈఓ , చెప్పారని, చెప్పారని, అసలే మండలానికి, దూరంలో ఉన్నటువంటి ప్రాంతం, ఇక్కడికి ఎవరు గురువులు రావడానికి ఆసక్తి సూక్తలేరని, ముగ్గురు టీచర్ల నుండి ఇద్దరు టీచర్లు మ్యాస్ బోధిస్తారు, తెలుగు హిందీ చెప్పేవారు లేరని పిల్లలు వారి తల్లిదండ్రులు తెలిపారు. అదనంగా ఇంకా ఇద్దరినీ ఉపాధ్యాయులను సమకూర్చాలని వేడుకున్నారు. ఇదివరకే, డిపిఓ కు కలెక్టర్కు, దరఖాస్తులు పెట్టుకున్నామని, గ్రామస్తులు చెప్పుకొచ్చారు, అయినా ఉన్నదాంట్లోకొచ్చి ఇంకో గురువు వేరే ఊరికి బదిలీ కానివ్వమంటూ నిసన వ్యక్తం చేశారు...ఎంఈఓ గంగారాం వివరణ కోరగా... ఫోను ద్వారా అధికారుల నుండి, ఒక ఉపాధ్యాయుని దేశాయిపేట నుండి కులమద్ది, కొత్తపల్లి నుండి దేశీ పేటకు పంపవలసిందిగా అధికారులు చెప్పారని, నేను అదే విషయాన్ని వారికి చెప్పడం జరిగిందని వివరణ ఇచ్చారు.

## స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణపై అవగాహన

కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 7 (జనం సాక్షి)
ఇన్స్ పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం మానవ అక్రమ రవాణ, సామాజిక మాధ్యమా ల వల్ల ఎదురవుతున్న సమ స్యలు, మాదక ద్రవ్యాల వినియోగం, సైబర్ నేరాలు మోసాలు బాల్య వివాహాలు, మహిళలపై బాలికలపై జరుగుతున్న హింసలు, వేదింపులు అనే అంశాల పై ప్రభుత్వ జూనియర్ కళాశాల దోమకొండ విద్యార్థు లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా ప్రిన్సిపాల్ .జి.శంకర్ మాట్లాడుతూ ప్రస్తుతతరుణం లో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నప్పటికీ ఇంకా మ హిళలపై దాడులు జరుగుతున్నాయని, చదువుతో పాటు జాగ్రత్తగా ఉండాలని ,సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉం డాలని సూచించారు.ఐ.ఎస్.ఆర్.డి స్వచ్ఛంద ప్రెసిడెంట్ సోలంకి రవళి మాట్లాడుతూ ఎప్పుడైతే కుటుంబంలో అన్న చెల్లెళ్ళు గా ఉన్నట్లు సమాజం లో తోటి సోదరిపట్ల వ్యవహ రించాలని పేర్కొన్నారు. ఈసంస్థ వాలెంటర్ ప్రత్యూష మాట్లాడుతూ మాదక ద్రవ్యాల ఉపయోగం వల్ల నష్టాలను వివరించారు.కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



## ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమం



గాంధారి డిసెంబర్ 7 జనం సాక్షి)
స్వచ్ఛంద సేవా సంస్థ, కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు గాంధారి మండలం నేరల్ తండా గ్రామంలో శనివారం సదాశివనగర్ సి ఎఫ్ ఎల్-సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిటరసీ, ఎస్ ఎస్ టి-సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్, స్వచ్ఛంద సేవా సంస్థ, కెనరా బ్యాంక్ గ్రామస్తుల కోసం జనసురక్ష పథకాలైన కేంద్ర ప్రభుత్వ భీమా పథకాలపై బ్యాంకింగ్ సేవలపై మరియు సైబర్ మోసాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ రవికాంత్, ఎస్ ఎస్ టి స్వచ్ఛంద సంస్థ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు రాజశేకర్,సంతోష్, మోహన్ ,పాల్గొన్నారు.

## సుబ్రమణ్య స్వామి పూజతో సర్వ సుఖాలు.. మధవాననంద సరస్వతీ

**ఆర్థిక,సంతాన,వివాహ సమస్యలకు పరిష్కారం**

పిట్లం,డిసెంబర్07,(జనంసాక్షి)
మండల కేంద్రంలో గల హరిహరిపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా సుబ్రమణ్య స్వామి జన్మదినం(షష్టి)నిర్వహించినట్లు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు.ఉదయం దంపతులు,పెళ్లి కాని వారితో స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు జరిపించారు.అనంతరం ఆలయానికి శ్రీశ్రీశ్రీ మధవానంద సరస్వతీ స్వామి వచ్చి,సుబ్రమణ్య స్వామిని దర్శించుకుని,భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.మధ్యాహ్నం మాలధారణ స్వాములుకు మాజీ గురుస్వామి దయాళ్ దంపతులు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు,మాలధారణ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.



## 2 విజ్ఞాన ప్రదర్శనలో ప్రతిభ చాటిన విద్యాకుసుమాలు

బోధన్(జనంసాక్షి ) : జిల్లాస్థాయి విజ్ఞాన ప్రదర్శన సైన్స్ ఫేర్ లో రిసోర్స్ మేనేజ్మెంట్ విభాగంలో సా లూర మండల కేంద్రమైన చెందిన జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటి ప్రథమ బహుమతి సాధించారు. పాఠశాలకు చెందిన 9వ తరగతి చదువుతున్న బి.శశాంక్ బి.హర్షవర్ధన్ వృద్ధులకు మాడిఫైడ్ వాకర్ తయారుచేసి చూపించారు. వృద్ధులు వాకర్ సహాయంతో నడుస్తూ విశ్రాంతి అవసరం అనుకున్నప్పుడు నీల్చోని ఉన్న దగ్గరే కూర్చునేటట్టు వాకర్ ను రూపొందించారు. ఈ ప్రదర్శనను చాలామంది ఆసక్తిగా చూశారు. ఇది వృద్ధులకు ఎంతో ఉపయోగపడుతుందని మండల విద్యాధికారిని రాజీమంజుష స్పష్టం చేశారు. గైడ్ టిచర్ లు రుద్రా సంతోష్ కుమార్ యాదవ్, విఠల్ కాంబ్లే, లింబగిరి జ్యోత్స్న, విజయలక్ష్మి విద్యార్థులకు సహాయం అందించారు.

## శబరిమల పాదయాత్ర విజయవంతం



రాయికల్ డిసెంబర్ 7(జనంసాక్షి): శబరిమల మహాపాదయాత్ర పూర్తయిన సందర్భంగా రాయికల్ పట్టణం నుండి బయలుదేరిన అయ్యప్ప భక్తులు విజయవంతంగా తమ యాత్రను ముగించారు. ఈ మహాపాదయాత్రను ప్రతి ఏడాది శబరిమల ఆలయాన్ని సందర్శించేందుకు భక్తులు నిర్వహిస్తారు. ఈ యాత్రలో అయ్యప్ప భక్తులు కఠిన నియమాలను పాటిస్తూ, భక్తి, భవ్యతలతో ముందుకు సాగుతారు. రాయికల్ పట్టణం నుండి ప్రారంభమైన ఈ యాత్రలో భక్తులు పాల్గొన్నారు. 1250 కిలోమీటర్ల దూరం కాలినడకన నడిచి, వారు శబరిమల అయ్యప్ప స్వామిని దర్శించుకుని,తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఐదోసారి దీక్షను ధరించిన రామాజీపేట గ్రామానికి చెందిన మామిడిపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ... ఆత్మీయత, ఆధ్యాత్మికతతో కూడిన ఈ యాత్ర భక్తుల జీవితాలలో ప్రాముఖ్యమైన సందర్భంగా నిలుస్తుందనీ,ఈ మహాపాదయాత్ర సందర్భంగా భక్తులు అయ్యప్ప మాలలు ధరించి,కష్టనష్టాలను తట్టుకొని పాదయాత్ర కొనసాగించారనీ,ఈయాత్ర భక్తులకు ఆధ్యాత్మిక శాంతి, ఆత్మానందం కలిగించిందని అన్నారు.

## ఎక్లాస్పూర్‌లో అయ్యప్ప స్వాముల అరట్టు.

**సైదాపూర్ (జనంసాక్షి) :**మండలంలోని ఎక్లాస్పూర్ గ్రామంలో అయ్యప్ప శబరి పీఠం దగ్గర అయప్ప స్వామి మహాపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన పూజ కార్యక్రమానికి భక్తులు తరలివచ్చి స్వామి వారి పూజలో పాల్గొన్నారు. వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి ఉదయం గ్రామ పురవీధుల గుండా కలశం అరట్టు ఊరేగింపు, స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో ఊరేగింపు నిర్వహించారు. నిరంజన స్వామి దేవాలయం దగ్గర వినాయకుడు, సుబ్రమణ్య స్వామి, అయ్యప్ప స్వామిలకు చందనం, భస్మం సుగంధ ద్రవ్యాలతో, పంచామృతాభిషేకం నిర్వహించారు. అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలతో అయ్యప్ప దేవాలయం మార్మోగింది.పూజ అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలన స్వీకరించి, అన్న సంతార్పణ నిర్వహించారు. ఇలాంటి మహోత్తరమైన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆలోచనతో మంచి కార్యక్రమం చేపట్టడం ఎంతో ఆనందకరమని భక్తులు అన్నారు. ఈ సందర్భంగా గురుస్వాములను ఘనంగా సన్మానించారు. మాజీ సర్పంచ్ చిక్కుల సంపత్ అయ్యప్ప స్వాములు గుండేటి శ్రీనివాస్, చిక్కుల కిరణ్,సాయి, యంసాని శ్రీనివాస్, నర్సింగొజు శ్రీనివాస్, గాజుల శ్రీనివాస్ చెరుకు పవన్ గ్రామస్తులు పాల్గొన్నారు.



# అకాల వర్షాల దృష్ట్యా రైతులు అప్రమత్తంగా ఉండాలి

**– జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి,డిసెంబర్ 07(జనంసాక్షి) : మూడు రోజుల పాటు అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.వాతావరణ శాఖ అందించే సమాచారం ప్రకారం మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని, కొనుగోలు కేంద్రాల వద్ద, కల్లాల వద్ద ధాన్యం ఆరబెట్టుకున్న రైతులు అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని, ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని, ఎక్కడ వాహనాల కోరత ఉండవద్దని కలెక్టర్ అధికారులకు సూచించారు.అకాల వర్షాల కారణంగా రైతులు నష్టపోకుండా అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ట్రాక్టర్ క్రేజ్ వీల్స్ వినియోగిస్తే వాహనాల సీజ్

ట్రాక్టర్ క్రేజ్ వీల్స్ వినియోగిస్తే వాహనాల సీజ్ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.వరి నాట్లు వేసే సీజన్ నేపథ్యంలో ట్రాక్టర్ వాహనాలను రోడ్ల పై క్రేజ్ వీల్స్ తో నడుపడం వల్ల రోడ్లు నష్టానికి గురవుతున్నాయని,రోడ్ల పై క్రేజ్ వీల్స్ తో ట్రాక్టర్ నడపడం మొదటిసారి గమనిస్తే 1000 రూపాయల జరిమానా, రెండవసారి గమనిస్తే వాహనం సీజ్ చేయడం జరుగుతుందని, క్రేజ్ వీల్స్ తో ట్రాక్టర్ రోడ్ల పై నడుపవద్దని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



## సీఎం కప్ క్రీడా పోటీల ప్రారంభం

తంగళ్ళపల్లి డిసెంబర్ (జనంసాక్షి) : ప్రజా పాలన ఏడాది పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా విజయోత్సవాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ పోటీలను ఏఎంసీ చైర్పర్సన్ వెలుముల స్వరూప తిరుపతిరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి, క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా విజయోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా విద్యార్థులకు సీఎం కప్ పేరుతో క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.మండల స్థాయిలో క్రీడలలో పాల్గొంటున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి రాందాస్, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, పెద్దూరు తిరుపతి, లింగాల భూపతి, మునిగిల రాజు, ఏఎంసి డైరెక్టర్ బాలు, బైరనేని రాము, భరత్, ఎంఈఓ భూక్య రాజు, శ్రీకాంత్ గౌడ్, ప్రశాంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ

తంగళ్ళపల్లి: మండల కేంద్రంలో కోడం విజయ ఇంట్లో కి చొరబడి దొంగతనానికి పాల్పడ్డారు. స్థానికుడు సంతోష్ తెలిపిన ప్రకారం కోడం విజయ గత 15 రోజుల క్రితం మహారాష్ట్రలో ఎన్నికల నిమిత్తం తన ఓటు హక్కు వినియోగించుకునేందుకు వెళ్లారని తెలిపారు. ఈరోజు ఉదయం ఆమె ఇంటి తాళం పగలగొట్టి ఉండడానికి గమనించి వెళ్లి చూసేసరికి బీరువా తాళాలు పగలగొట్టి ఇంట్లోని వస్తువులు చిందరవందరగా పడి ఉన్నాయని అన్నారు. వెంటనే ఆమెకు ఫోన్ ద్వారా సమాచారం అందించగా బీరువాలో సుమారు లక్ష రూపాయల వరకు నగదు ఉన్నట్లు ఆమె వెల్లడించింది. పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి ఎస్ఐ రామ్మోహన్ చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.





## ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్..**

గోదావరిఖని, జనంసాక్షి:స్థానిక జీఎం కాలనీ ఉన్న వల్లిసామెత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆహ్వానం మేరకు మక్కన్ సింగ్ సేవ సమితి చైర్మన్ మనాలి ఠాకూర్ హాజరు అయి , పట్టు వస్త్రాలు, తలంబ్రాలు అందజేసి రామగుండం లోని సబ్బండ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని , రామగుండం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని , ఆ వల్లిసామెత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## టీబి వ్యాధిపై నిక్షయ్ శిబిరం

తంగళ్ళపల్లి డిసెంబర్ 07(జనంసాక్షి):క్షయ, టీబి వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా నిక్షయ్ శిబిర్ కార్యక్రమాన్ని తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జెండా ఊపి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.వసంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ,టీబీ వ్యాధిపై 100 రోజుల అవగాహన కార్యక్రమం లో భాగంగా వ్యాధిగ్రస్తులను గుర్తించి టీవీ వ్యాధిపై అవగాహన కల్పించి చికిత్స అందించడం జరుగుతుందని అన్నారు. ఈ వ్యాధి ప్రాణాంతక అంటువ్యాధి, టీబి ముఖ్యంగా చర్మం, ఊపిరితిత్తుల నుండి మెదడు వరకు శరీరంలోని అన్ని భాగాలకు సోకుతుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు టిబి, హెచ్ఐవి వ్యాధిగ్రస్తులు 36 మందిని గుర్తించామని, మితిమీరిన టీబీ వ్యాధిగ్రస్తులకు మల్టీ డ్రగ్ రెసిస్టెన్స్ 30 మంది, పిల్లల్లో టీబీ వ్యాధి సోకినవారు 8 మంది ఉన్నారని వారందరికీ చికిత్స అందిస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వసంత రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ బి రాజగోపాల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ స్నేహ, డిపిపిఎం బిగిందర్, డెమో రాజకుమార్, టీబి సూపర్వైజర్, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.





## రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన కుమ్మరిపల్లి ప్రధానోపాధ్యాయులు

రాయికల్ డిసెంబర్ (జనంసాక్షి):జగిత్యాల లోని పురాతన ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా జరుగుతున్న జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో రాయికల్ మండలంలోని కుమ్మరిపల్లె ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కడకుంట్ల అభయ్ రాజ్ బోధనోపకరణాల విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి సాధించి రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికై జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ,డీసీఎంస్ చైర్మన్ ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి రాము గార్ల చేతుల మీదుగా ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అభయ్ రాజ్ ను మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు గారు, పీఆర్ టీయూ జిల్లా అధ్యక్షుడు ఆనందరావు ప్రధాన కార్యదర్శి అమర్ నాథ్ రెడ్డి , రాష్ట్ర బాధ్యులు పొన్నం రమేష్, మండల అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య తదితరులు అభినందించారు.

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి:



రాయికల్ డిసెంబర్ 7(జనంసాక్షి): షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,వెలమ కులాన్ని కించపరుస్తూ నాన రకాలుగా దూషించడంతో, శనివారం రోజున రాయికల్ మండల వెలమ సంఘం కోశాధికారి దుగ్యాల రమాపతి రావు మాట్లాడుతూ ఎమ్మెల్యే శంకర్, చేసిన వ్యాఖ్యలకు రాయికల్ పోలీస్ స్టేషన్లో ఎమ్మెల్యే శంకర్ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశామని అన్నారు. ఈ సందర్భంగా వెలమ కులాన్ని దూషించిన షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ తక్షణమే క్షమాపణ చెప్పి, తన పదవికి రాజీనామా చేయాలని లేనియెడల వెలమ కులస్తుల నుండి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రాయికల్ పట్టణ మండల వెలమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు ఇందులో సంఘం సభ్యులు జకీలేటి హరీష్ రావు, సంతోష్ రావు ,రవీందర్ రావు,రాజశేఖర్ రావు, సతీష్ రావు, యాచమనేని శ్రీనివాస్ రావు, సాగర్ రావు, లక్ష్మణరావు, రత్నాకర్ రావు, వేణు రావు, జీవన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఏసు అనుగ్రహం అందరిపై ఉండాలి

మంథని, (జనంసాక్షి) : సెంటనరి కాలనీలో ఎంసిపిఎఫ్ రామగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి మినీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిల్ల శ్రీను బాబు పాల్గొన్నారు. ఇందులో భాగంగా క్రైస్తవ మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేక్ కట్ చేసి క్రైస్తవులకు ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమ, మండల పార్టీ అధ్యక్షుడు రోడ్డ బాపు, న్యాయవాది చంద్రుపట్ల రమణ కుమార్ రెడ్డి తో పాటు నాయకులు, క్రైస్తవ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.






## అలరించిన మాక్ అసెంబ్లీ
### ఆర్యభట్ట పాఠశాలలో ఘనంగా కార్యక్రమం

**బిచ్కుంద డిసెంబర్ (జనంసాక్షి)**
కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మండల కేంద్రంలో గల ఆర్యభట్ట పాఠశాలలో విద్యార్థుల ద్వారా మాక్ అసెంబ్లీ కార్యక్రమం సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఇందులో విద్యార్థులు చాలా చురుకుగా పాల్గొన్నారు. శాసనసభాపతిగా విద్యార్థి అదనాన్ మరియు డిప్యూటీ శాసనాధిపతిగా విద్యార్థి సాత్విక్ ముఖ్యమంత్రిగా విద్యార్థి బసవరాజ్, ప్రతిపక్ష నాయకుడిగా చక్రపాణి అదేవిధంగా పదిమంది విద్యార్థులు వివిధ శాఖల మంత్రులుగా ఇట్టి మాక్ అసెంబ్లీ సమావేశంలో పాత్రలు నిర్వహించారు. ఈ సమావేశంలో విద్య వైద్య ఉపాధి మరియు వ్యవసాయం, నీటిపారుదల, ఆర్థిక ప్రణాళిక లాంటి కీలకమైన విషయాలపై విద్యార్థులు చర్చలు జరిపారు. ఇట్టి కార్యక్రమాన్ని ఆర్యభట్ట హై స్కూల్ లో ప్రధానోపాధ్యాయుడు అశోక్, ఇంగ్లీష్ మరియు సోషల్ ఉపాధ్యాయుడు మిస్బా ఖురేషి పాఠశాల యొక్క పూర్తి ఉపాధ్యాయ బృందం నిర్వహించారు. ఇలాంటి మాక్ అసెంబ్లీ లాంటి కార్యక్రమాలు పాఠశాలల్లో జరపడం వలన విద్యార్థుల్లో సమాజం పట్ల అవగాహన ప్రశ్నించే తత్వం అలవడుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు అతిథులు అభిప్రాయపడ్డారు.


## తల్లిదండ్రులు అధ్యాపక బృందానికి తోడ్పాటును అందించాలి



**ఆర్మూర్,డిసెంబర్ 7 (జనంసాక్షి):**
ఆర్మూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో కళాశాల ప్రిన్సిపాల్ వివేకానంద రెడ్డి సమావేశం ఏర్పాటు చేశారు.ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలో 100 శాతం ఉత్తీర్ణతకు 90 రోజుల పాటు యాక్షన్ ప్లాన్ సఫలికృతం అయ్యేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు అధ్యాపక బృందానికి తోడ్పాటును అందించాలని కోరారు.విజయలక్ష్మి, రవి, సుభాష్, శ్రీని వాస్,లక్ష్మణ్,గంగాధర్,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టిపిసిసి అధ్యక్షుడి ని కలిసిన కాంగ్రెస్ నాయకులు.

**ఆర్మూర్(జనంసాక్షి):** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను ఆలూర్ మండలం దేగాంకు చెందిన కాంగ్రెస్ నాయకుడు రంగోని శ్రీనివాస్ గౌడ్, బాల్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్ గౌడ్ మర్యాదపూర్వకంగా వారి స్వగృహంలో కలిసి శాలువాతో సత్కరించారు.స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటేలా పనిచేయాలని తెలిపారు.



# రూ.2 కోట్లతో పోచారం ప్రాజెక్టు అభివృద్ధి

### ప్రాజెక్టును సందర్శించిన మంత్రి జూపల్లి కృష్ణారావు




**నాగిరెడ్డిపేట,డిసెంబర్ (జనంసాక్షి)**
మండలంలోని పోచారం ప్రాజెక్టును రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్రావు జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కార్ మరియు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కలిసి శనివారం ప్రాజెక్టు అందాలను బోట్లో వెళ్లి టూరిజం ప్రమోషన్లో భాగంగా ప్రాజెక్టును సందర్శించి తిలకించారు.అనంతరం స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్రావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతమని అభివృద్ధికి నోచుకోలేదని లింగంపేట్ మండలంలోని నాగన్న బావికి మూడు కోట్ల నిధులు ఇచ్చి అభివృద్ధి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తెలిపారు.అలాగే పోచారం పర్యాటక కేంద్రం కోసం రెండు కోట్లు నిధులు అడిగానని అన్నారు.త్రిలింగేశ్వర ఆలయాన్ని మరొకసారి మంత్రి జూపల్లి కృష్ణారావుతో సందర్శించిపిస్తానని,త్రిలింగేశ్వర ఆలయంలో వచ్చే సంక్రాంతి కల్లా పనులు జరుగుతాయని ఆలయం వద్ద తాగునీటి కోసం తాగునీటి కోసం 25 లక్షలు నిధులు మంజూరు చేశానన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా,మండల అధికారులు,ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## షరతులు లేకుండా జీవన భృతి ఇవ్వాలి




కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 7 (జనం సాక్షి) 2014,ఫిబ్రవరి 28,కటాఫ్ తేదీని తొలగించి, బీడీ కార్మికులకు,ఎలాంటి షరతులు లేకుండా 4016, జీవన భృతి ఇవ్వాలని డిసెంబరు,11,న ఛలో కామారెడ్డి కలెక్టరు కార్యాలయం ముందు దర్నా ను జయప్రదం చేయండి.శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రం లో బిఎల్ టీయూ, కార్యాలయం లో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, రాష్ట అద్యకులు,యస్,సిద్దిరాములు, రాష్ట,ఉపాద్యక్షులు,నాగారపు యెల్లయ్య,శ్రామిక శక్తి తెలంగాణ బీడీ వర్కర్స్ యూనియన్, ఎఐఎఫ్ టీయూ రాష్ట్ర అధ్యక్షురాలు, యస్, అనూసుయ, జిల్లా అధ్యక్షురాలు, టీ,వెంకట్ లక్ష్మి, తదితరులు మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రములోని బీడీ పరిశ్రమ లో పనిచేయు బీడీ కార్మికుల కు ప్యాకర్లు, బట్టి, చటన్,టేకేదార్లకు,2014,ఫిబ్రవరి 28,న కటాఫ్ తేదీని తొలగించి, ఎలాంటి షరతులు లేకుండా 4016,రూ,జీవన భృతి ఇవ్వాలని, డిమాండ్ చేస్తూ, డిసెంబరు 11,బుధవారం కామారెడ్డి సి ఎస్ ఐ,చర్చి నుండి, కామారెడ్డి కలెక్టరు కార్యాలయం వరకు బారీ ర్యాలి, కలెక్టరు కార్యాలయం ముందు దర్నా ఉంటుంది, దీనికి కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామలు,అన్ని బీడీ కంపెనీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గడిచిన రెండు ఎన్నికలలో బీడీ కార్మికులకు ఇచ్చిన హామీ ఎలాంటి షరతులు లేకుండా 2016,రూ,జీవన భృతి నుండి 4016,రూ,వరకు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు, తెలంగాణ రాష్ట్రం బీడీ కార్మికుల ఓట్ల తో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, సంవత్సరం గడిచిన నేటికి బీడీ కార్మికుల కు ఇచ్చిన హామీ అమలు చేయలేదు, డిసెంబరు 9,నుండి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో బీడీ కార్మికులకు తగిన బడ్జెట్ కేటాయించి, అందరికీ జీవన భృతి ఇవ్వాలని లేనిచో ఈ ప్రభుత్వం కు తగిన బుద్ధి చెప్పుతారు హెచ్చరించారు,ఈ సమావేశంలో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం, బిఎల్ టీయూ, జిల్లా నాయకురాలు, కే,గంగ మణి, గంగాధర్, శ్రామిక శక్తి తెలంగాణ బీడీ కార్మిక సంఘం, కళావతి తదితరులు పాల్గొన్నారు,



## విద్యార్థి క్రీడల్లో తప్పనిసరిగా రాణించాలి

ఆర్మూర్,డిసెంబర్ 7 (జనంసాక్షి):విద్యార్థులు చదువుతో పాటు, క్రీడల్లోను తప్పనిసరిగా రాణించాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అన్నారు.ఆర్మూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల క్రీడ మైదానంలో శనివారం రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ సాఫ్ట్ బాల్ అండర్ 17 బాల బాలికల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో శారీరకంగా దృఢత్వం పొందడంతో పాటు సమిష్టి భావన, సమన్వయం పెంపొందుతుందని తెలిపారు.ఈ మున్సిపల్ కమిషనర్ రాజు,ఎంఈఓ రాజా గంగారాం, ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనరసయ్య, స్కూల్ గేమ్స్ జిల్లా కార్యదర్శి నాగమణి, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేష్ గౌడ్, కౌన్సిలర్ ఫయాజ్, సాఫ్ట్ బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గంగామోహన్, బేస్ బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద్, టోర్నమెంట్ రాష్ట్ర పరిశీలకులు శ్యాంసుందర్ శర్మ, శ్రీనివాస్, బాబురావు,సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ లు రాజ్ కుమార్, సుజాత, సంజీవ్, వీణ, జోష్ణ, స్వప్న, సుష్మ, నరేష్, మౌనిక, ఉపాధ్యాయులు భూమేష్, రాజేందర్, దత్తాద్రి, వివిధ జిల్లాల క్రీడాకారులు, కోచ్ మేనేజర్లు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో మరణించిన గొర్రెలు

**ముస్తాబాద్ డిసెంబర్ 7 (జనం సాక్షి)**
ముస్తాబాద్ మండల చీకొడ్ గ్రామానికి చెందిన బొమ్మెన దేవయ్య రోజులాగే ఈరోజు కూడా గొర్రెలను మేపుతూ వస్తున్న క్రమంలో ట్రాన్స్ఫార్మర్ పక్కనుండి వెళ్తున్న రెండు గొర్రెలు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి. తీవ్రంగా రోదిస్తున్న పేద గొర్రెల కాపరి దేవయ్య ని విద్యుత్ శాఖ అధికారులు, ప్రభుత్వం ఆదుకోవాలని బిఆర్ఎస్ నాయకులు గున్నాల గణేష్ గౌడ్ గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## యువతి వివాహానికి పుస్తె మట్టెలు అందజేత

ముస్తాబాద్ (జనంసాక్షి):ముస్తాబాద్ మండల నామపురం గ్రామం కు చేందిన యారపు భారతి దుర్గయ్య దంపతుల కూతురు అఖిల వివాహానికి చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు గూడెం పుస్తేమట్టెలు పట్టుచీర ఇవ్వడం జరిగింది విద్యాసాగర్ రావు ,అంజన్ రావు బొప్పా శ్రీధర్ .తాండ్ర గిరి పాల్గొన్నారు

## అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

**చిగురుమామిడి, డిసెంబర్ 7(జనంసాక్షి):**
చిగురుమామిడి మండల కేంద్రంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ప్రజాపాలన విజయోత్సవ సభ లో కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి సత్యనారాయణ రెడ్డి, జిల్లా నాయకులు ప్రవీణ్ కుమార్ నేత, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షాబుద్దీన్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పరశురాములు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేణు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కుత్బుద్దీన్, పరశురాములు, గ్రామ శాఖల అధ్యక్షులు కనకయ్య, వేణుగోపాల్, లక్ష్మణ్, రవీందర్ రెడ్డి, శివ, మల్లారెడ్డి, సంపత్ రెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లచ్చిరెడ్డి, మండల రెడ్డి సంఘం అధ్యక్షులు సంపత్ రెడ్డి, మాజీ సర్పంచులు రమేష్, ప్రవీన్, జిల్లా రెడ్డి సంఘం వైస్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, సీనియర్ నాయకులు రాములు, ప్రభాకర్ రెడ్డి, సంజీవ్, యువజన కాంగ్రెస్ నాయకులు రాణా ప్రతాప్ సింగ్, ప్రశాంత్, ప్రసాద్, రమేష్, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## హిందూ సంఘ ఐక్యవేదిక నిరసన ర్యాలీ.


గంభీరావుపేట (జనంసాక్షి):మండలంలో శనివారం రోజు హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో, బంగ్లాదేశ్ లో జరుగుతు న్నటువంటి, హిందువులపై అరాచకాలు, ఆపాలని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని, హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజు పంతులు గుర్రపు నాగరాజు, పెద్దవేని వెంకటి, రాజిరెడ్డి, వెంకటి, లక్ష్మణ్ శంకరయ్య, స్వామి, బుచ్చయ్య, హిందూ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## అప్రెంటిషిప్ మేళాను సద్వినియోగం చేసుకోండి ..

రామగుండం, జనంసాక్షి:రామగుండం పట్టణంలోని ప్రభుత్వ ఐటిఐ లో ఈనెల 9వ తేదీ సోమవారం నిర్వహించే. అప్రెంటిషిప్ మేళాను ఐటిఐ పూర్తిచేసిన విద్యార్థిని. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని. ప్రభుత్వ ఐటిఐ ప్రిన్స్ పాల్ సురేందర్ శనివారం ప్రకటనలో కోరారు. ఈ మెలాలోబసంతనగర్ కేశోరాం సిమెంట్.ఆదర్శ ఆటోమోటివ్ ప్రైవేట్ లిమిటెడ్. వరుణ్ మోటార్స్. రానే ఇండస్ట్రీస్ తదితర సంస్థలు పాల్గొంటాయని. ఐ టి ఐ పూర్తిచేసిన అభ్యర్థులుఅర్హులని.ఉదయం 10 గంటల నుండి ప్రారంభం అవుతుందని తెలిపారు. ఇందులో ఎలక్రిషన్. ఫిట్టర్. డీజిల్ మెకానిక్. మోటార్ మెకానిక్. వెల్డర్. మెషినిస్ట్. ప్లంబర్. కోపా విద్యార్థులు పాల్గొనవచ్చని. అభ్యర్థులు లిలిలి.జీజూజూతీవనిబితిఇవబప్తతిజూ తినిటతిజీ.ఐనీల. తిని వెబ్ సైట్లో పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. హాజరయ్యే విద్యార్థులు రెజ్యూమ్. నూతన బయోడేటా ఫారం. అప్రెంటిషిప్ రిజిస్ట్రేషన్. పదవతరగతి.ఐటిఐ మెమో. ఎస్ టిసీ మరియు కుల ధ్రువీకరణ పత్రం. రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తప్పకుండ తీసుకురావాలని. ఆసక్తి ఉన్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సీఎం, మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం



మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని మండలం చిన్నఓదాల గ్రామానికి చెందిన సుంకరి మల్లికార్జున్ అనే రైతుకు సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూ.చొప్పున బోనస్ డబ్బులు బ్యాంకు ఖాతాలో జమ ఆయినాయని రైతు తెలిపారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో రైతులకు ఎలాంటి లాభం లేదని రైతు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ,సన్న వడ్ల కు 500 రూ.బోనస్ లాంటి వి రైతులకు ఎంతో మేలైనవి అని సుంకరి మల్లికార్జున్ అనే రైతు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని కొనుగోలు కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ల చిత్రపటాలకు రైతులు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆ రైతు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు, హమాలిలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## కేటీఆర్‌ను కలిసిన తాజా మాజీ సర్పంచులు

**అసెంబ్లీ సమావేశాల్లో సర్పంచ్ ల సమస్యను లెవనెత్తుతామని కెటిఅర్ హమీ.**

తంగళ్ళపల్లి డిసెంబర్ 07.(జనంసాక్షి):రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన తాజా మాజీ సర్పంచులు, 2019-24 మధ్యకాలంలో సర్పంచులుగా పనిచేసిన పెండింగ్ బిల్లుల సమస్యలపై తెలంగాణ భవన్‌లో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలిసి, తమ సమస్యలను చర్చించారు. వారు తమ పదవీ కాలంలో గ్రామాల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బిల్లుల గురించి కేటీఆర్ అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలని కోరారు.తమ పదవీ కాలంలో పల్లె ప్రగతి, రైతు వేదిక, వైకుంఠధామం, డంపింగ్ యార్డ్, పల్లె ప్రకృతి వనము తదితర పలు అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసినప్పటికీ, వాటికి సంబంధించిన బిల్లులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని మాజీ సర్పంచులు తెలిపారు. గత సంవత్సరం కాలంగా ఈ బిల్లుల విడుదల కోసం తమ వంతు పోరాటం చేస్తూనే ఉన్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు.సకాలంలో బిల్లులు రాక చాలా మంది సర్పంచులు తీవ్రమైన మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని, అప్పుల భారం తట్టుకోలేక కొందరు జిల్లాలో ఆత్మహత్యలు చేసుకున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భార్య పిల్లలపై ఉన్న బంగారాన్ని తాకట్టు పెట్టి, భూములను అమ్ముకొని, ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకున్న తమ పరిస్థితిని వెల్లడించారు. గ్రామాల్లో తిరగలేక, తలెత్తుకొని నడవలేని స్థితికి చేరుకున్నామని వారు కేటీఆర్ కు మొరపెట్టుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచినా తమకు రావాల్సిన బిల్లులను విడుదల చేయకపోవడం బాధాకరమని, ఇది ప్రభుత్వం నిర్లక్ష్యానికి నిదర్శనమని వారు పేర్కొన్నారు. బిల్లుల విడుదల కోసం అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా, ఎటువంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని, తమ ఆవేదనను అసెంబ్లీ సమావేశాల్లో లేవనెత్తవలసిందిగా కోరినట్లు తెలిపారు. తమ సమస్యల పరిష్కారం కోసం కేటీఆర్ ఆదేశాలతో తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.అసెంబ్లీ సమావేశాల్లో ఈ సమస్యను లెవనెత్తుతామని కెటిఅర్ హమీ ఇచ్చారు.

## ఐఎన్ టీయూసీ తెలంగాణ రాష్ట్ర స్థాయి సమావేశం..

గోదావరిఖని, జనంసాక్షి:తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఐఎన్ టీయూసీ జాతీయ అధ్యక్షులు డా జి సంజీవ రెడ్డి అధ్యక్షతన రవీంద్ర భారతి లో జరిగిన ఐఎన్ టీయూసీ రాష్ట్ర స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి వర్యులు సీతక్క, రాష్ట్రంలో..దేశంలో కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను చర్చించారు.





## సింగిల్ విండో చైర్మన్ పరామర్శ

మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం స్టాఫ్ అసిస్టెంట్ సంగినవేని నరేష్ తండ్రి పోచం ఇటీవల మరణించగా శనివారం మంథని మున్సిపల్ పరిధి బోయిన్ పేట్ లో గల తన స్వగృహంలో పోచం చిత్ర పటానికి మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ పూల మాల వేసి నివాలర్పించారు. ఈ సంధర్బంగా పోచం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## వరి దాన్యం వెంటనే కొనుగోలు చేయాలి

**ఏఐకేఎంఎస్ నాయకులు మేరుగు చంద్రయ్య ..**

రామగుండం, జనం సాక్షి:అంతర్గామ్ మండలంలోని వరిదాణ్యం కొనుగోలు కేంద్రాలాలలోని వరి దాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలనీ ఏఐకేఎంఎస్ నాయకులు మేరుగు చెంద్రయ్య డిమాండ్ చేసారు.అఖిల భారత రైతుకూలి సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం. మండలంలోని అంతర్గామ్. గోలివాడ లలోని దాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి అనంతరం మాట్లాడారు. తేమ పేరుతో జాప్యం చేయకుండా చూడాలని. అరిన ధాన్యం అకాల వర్షాలకు తిరిగి తడవటంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని. అలాగే దొడ్డు రకం వరి దాన్యానికి సైతం రూ 500 బోనస్ కలిపి ఇవ్వాలని డిమాండ్ చేసారు. లేని పక్షంలో రైతులతో కలిసి ప్రభుత్వ కార్యాలయాల ముందు ఆందోళనలు చేయాల్సి ఉంటుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నాయకులు మల్లేష్. రాజకొమురయ్య.ఆనంద్. రవికుమార్. తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన పార్టీలకు పంచాయతీ పరీక్ష

**జనంసాక్షి:**తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం చేస్తున్న కసరత్తు పూర్తయింది. వచ్చే ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించేందుకు రేవంత్ సర్కార్ ముహూర్తం నిర్ణయించినట్టు పక్కా సమాచారం. అంతా అనుకున్నట్టు జరిగితే జనవరి రెండో వారంలో షెడ్యూల్ విడుదలవుతుంది. సంక్రాంతి తర్వాత నోటిఫికేషన్ ఇచ్చి, మూడు దశల్లో ఎన్నికలు పూర్తిచేస్తారు. దాంతో ప్రధాన పార్టీలు రెండు నెలల్లో జరిగే స్థానిక సమరానికి సిద్ధమవుతున్నాయి. రాష్ట్రం లోని మూడు ప్రధాన పార్టీలకు ఈ ఎన్నికలు అగ్నిపరీక్ష. నగారా మోగగానే అవి మళ్లీ ప్రజల్లోకి వెళ్లబోతున్నాయి. నిరుడు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఈ ఏడాది జరిగిన లోకసభ ఎన్నికల్లో బీజేపీ ఊహించని ఫలితాలు సాధించగా..భారత రాష్ట్ర సమితి మాత్రం చావు దెబ్బతిన్నది. ప్రస్తుతం బీఆర్ఎస్ ఉనికి కోసం పోరాడుతోంది. తన బలాన్ని తిరిగి కూడగట్టుకునే అవకాశం స్థానిక సంస్థల ఎన్నికల ద్వారా కలుగుతోంది. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటిన బీఆర్ఎస్ పట్టు నిలబెట్టుకోవాలన్న పట్టుదలతో ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో అర్బన్‌లో సత్తాచాటిన గులాబీ పార్టీ.. గ్రామీణప్రాంతాల్లోనూ తమ బలం తగ్గలేదని నిరూపించుకునేందుకు ఇది గొప్ప అవకాశం. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి భారాన్ని స్థానిక సంస్థల్లో దించుకోవాలన్న వ్యూహంతో ఉంది బీఆర్ఎస్. ఇక పాలక కాంగ్రెస్ స్థానిక సంస్థల్లోనూ సత్తా చాటాలనుకుంటోంది. రుణమాఫీ కార్యక్రమంతో పాటు సంక్షేమ పథకాలు, ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు కలిసొస్తాయన్న ధీమాతో ఉంది. అధికారంలోకి రాగానే స్థానికసంస్థల్లో పట్టుకోసం ప్రయత్నిస్తున్న కాంగ్రెస్.. వచ్చే ఎన్నికలను సవాల్‌గా భావిస్తోంది. ఇవి రేవంత్‌రెడ్డి ఏడాది పాలనకు రెఫరెండం లా మారబోతున్నాయి. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బలం పుంజుకున్న బీజేపీకి కూడా స్థానికసంస్థలు సవాలుగా మారబోతున్నాయి. క్షేత్రస్థాయిలోనూ బలం నిరూపించుకోవాలంటే స్థానిక సంస్థల్లో కూడా సత్తా చాటాల్సి ఉంటుంది.

# ఐఎన్ టీయూసీ కేంద్ర కమిటీ సమావేశం..

### – ముఖ్య అతిథిగా సంజీవ రెడ్డి..

గోదావరిఖని, జనం సాక్షి:ఐఎన్ టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్- ఐఎన్ టీయూసీ కేంద్ర వర్కింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఐ ఎన్ టీ యూ సీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ శ్రీ జి సంజీవ రెడ్డి హాజరయ్యారు. హైదరాబాద్ లో నారాయణగూడ లోని ఐ ఎన్ టీ యూ సీ ఆఫీస్ లో సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అధ్యక్షతన సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్- ఐ ఎన్ టీ యూ సీ కేంద్ర వర్కింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి సంజీవ రెడ్డి, ఐ ఎల్ ఓ గవర్నింగ్ బాడీ సభ్యులు సత్యజీత్ రెడ్డి పాల్గొన్న అన్ని ఏరియాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురూ మాట్లాడుతూ ఐ ఎన్ టీ యూ సీ ను కష్ట కాలంలో వదిలేసి అధికారం కోసం వెళ్లిన వాళ్లు మళ్లీ యూనియన్ లో చేరడానికి ప్రయత్నిస్తున్నారని వారిని రానివ్వద్దు అని. అలాగే గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగిన సమయంలో కొందరి ఇంటి పార్టీ ప్రతినిధుల కోవర్ట్ పనుల వల్ల కొన్ని ఓట్ల తేడాతో ఓడిపోయామని. వచ్చే ఎన్నికల్లో 11 గాను 11 గెలిచేలా సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయత్వంలో ఇప్పటి నుండే కార్యాచరణ మొదలు పెట్టమని. ఎన్నికల్లో ప్రాతినిధ్య సంఘం గా అయినా తర్వాత అటు యాజమాన్యం, ఇటు ప్రభుత్వం తో సమన్వయం చేసుకుని అనేక హక్కులు సాధించమని. ముఖ్యంగా నూతన ఉద్యోగ కల్పన , నూతన బొగ్గు గనుల ప్రారంభం, డిపెండెంట్ ఉద్యోగుల వయో పరిమితి 35 నుండి 40 పెంచమని. నైని బొగ్గు గని ప్రారంభించమని. అంతే కాకుండా చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కాంట్రాక్టు కార్మికులకు 5000 లాభాల బోనస్ ఇచ్చామని. అంతే కాకుండా త్వరలోనే కార్మికుల సొంత ఇంటి కల, పేర్క్ మీద ఐ టీ మాఫీ వంటి వాటి అమలు కోసం తీవ్రంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని ఏరియాల సెంట్రల్ కమిటీ నాయకులు, మహిళా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

